

కాలుష్య రహితం.. మన లక్ష్యం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



వచ్చే నెల నుంచి రాష్ట్రానికి గోధుమలు, రాగులు

సంపుటి : 03 సంచిక : 297 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 10-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి



- ❖విమానయాన సంక్షోభంపై కేంద్రమంత్రి రామ్మోహన్‌పై తమ్మినేని విమర్శలు
- ❖రామ్మోహన్ అసమర్థత వల్లే విమాన సర్వీసులు కుప్పకూలాయని విమర్శ
- ❖దేశం పరువు పోయిందని మండిపాటు

ఇటీవల తలెత్తిన ఇండిగో విమానయాన సంక్షోభం నేపథ్యంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మిగతా 2లో

విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ

## గాడిలో పెడుతున్నాం

**జీరో పావర్టీ-పీ4పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**గత ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయింది**

**బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది**

**సాగునీటి ప్రాజెక్టులు చేపట్టాం**

రాష్ట్రంలో గత ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఆదాయం కూడా తగ్గిపోయిందని పేర్కొన్నారు.

మళ్లీ అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు.

అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా అందిస్తున్నామని సీఎం వివరించారు.

గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అవకతవకలకు పాల్పడిందని తెలిపారు.

అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా అందిస్తున్నామని సీఎం వివరించారు.

గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అవకతవకలకు పాల్పడిందని తెలిపారు.



స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టామన్నారు. రిజర్వాయర్లలో నేటికి 950 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు.

రాష్ట్రంలో గత ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఆదాయం కూడా తగ్గిపోయిందని పేర్కొన్నారు. మిగతా 2లో

ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు... నిబంధనలు పాటించని

## ఏ సంస్థను ఉపేక్షించేది లేదు



- ఇండిగో వైఫల్యాలపై కేంద్రం కఠిన వైఖరి
- ప్రణాళికా లోపాలను ఉపేక్షించేది లేదన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్
- రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- మంత్రి ప్రకటన తర్వాత సభ నుంచి విపక్షాల వాకౌట్ మిగతా 2లో

## ఆ యువతి వల్లే ఢిల్లీ ఉగ్ర కుట్ర బయటపడింది

ఇటీవల దేశరాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే.



ఇటీవల దేశరాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజాగా దీనికి సంబంధించి జమ్మూకశ్మీర్ సీఎం ఒమార్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## పిల్లలకు బాల్యం చెదరనీయకుండా చేద్దాం

ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

బుధవారం నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు

నిషేధం అమలు బాధ్యత పూర్తిగా సోషల్ మీడియా కంపెనీలదే



ఆస్ట్రేలియా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై నిషేధం విధించింది. ఈ కొత్త, కఠిన నిబంధనలు మిగతా 2లో

## కవిత ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదు



- ❄తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ❄నియోజకవర్గ అభివృద్ధిపై విమర్శలు చేసిన నేపథ్యంలో.. దీనికి కౌంటర్‌గా కృష్ణారావు ఘాటు వ్యాఖ్యలు చేయటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం మిగతా 2లో

గ్లోబల్ సమ్మిట్ వేదికగా విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించిన సీఎం రేవంత్

2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్న ముఖ్యమంత్రి

33 జిల్లాల కోసం రూ. 5.80 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

సచివాలయంలో ఏర్పాటు చేసిన తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్ లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఈ విగ్రహాలను రేవంత్ వర్చువల్ గా ఆవిష్కరించారు.

ఇందుకోసం ప్రభుత్వం మొత్తం రూ. 5.80 కోట్లు మంజూరు చేసింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతు రూపంలో తీర్చిదిద్దారు.

పసుపుపచ్చ అంచుతో కూడిన ఆకుపచ్చ చీర, నుదుటన ఎర్రని బొట్టు, కాళ్లకు కడియాలు, ముక్కుపుడక, మట్టి గాజులు, గుండు పూసల హారంతో అలంకరించారు.

ఎడమ చేతిలో మొక్కజొన్న, గోధుమ, సజ్జ కంకులు పట్టుకుని చిరునవ్వుతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించారు.

అన్‌స్టాపబుల్ గా

## తెలంగాణ రైజింగ్

**చైనాలోని ఆ ప్రావిన్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాం**

**కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోంది**

**ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు**

**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది మా ఆశయం**



ఎడమ చేతిలో మొక్కజొన్న, గోధుమ, సజ్జ కంకులు పట్టుకుని చిరునవ్వుతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించారు. భూమి నుంచి మొత్తం 18 అడుగుల ఎత్తులో (12 అడుగుల విగ్రహం, 6 అడుగుల దిమ్మె) ఈ విగ్రహం ఉండనుంది. ఒక్కో విగ్రహం తయారీకి సుమారు రూ.17.50 లక్షలు ఖర్చు చేశారు. డిసెంబర్ 9వ తేదీని “తెలంగాణ తల్లి దినోత్సవం”గా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఈ విగ్రహాలను రేవంత్ వర్చువల్ గా ఆవిష్కరించారు. ఇందుకోసం ప్రభుత్వం మొత్తం రూ. 5.80 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతు రూపంలో తీర్చిదిద్దారు. పసుపుపచ్చ అంచుతో కూడిన మిగతా 2లో

రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్..

## ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమా?

ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో బీజేపీ చేపట్టిన ధర్నాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చేసిందని, ఏ ముఖం పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

కేసీఆర్ పదేళ్ల పాటు నియంత పాలన చేశారు.

ఆయన కుటుంబం చేతిలో పదేళ్లు తెలంగాణ బంధీ అయ్యింది.



ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో బీజేపీ చేపట్టిన ధర్నాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చేసిందని, ఏ ముఖం పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని మిగతా 2లో

## ఏపీలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ



- ⌘జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.
- ⌘వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు.

అమరావతి, : జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మిగతా 2లో

ప్రాజెక్టులకు అనుగుణంగా

## తదుపరి భూసేకరణ

**ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగే.. ఫేజ్ వైజ్ కాదు**

రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టాణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

రాజధాని ప్రాంతంలో ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, ఇంజనీర్లతో కలిసి ఆయన పర్యటించారు.



రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా మిగతా 2లో

నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే...

## సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే

**స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పూర్వీకుల పాత్రేమిటి**

నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల

మోదీ ఓ అభినవ బ్రిటీషర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు

దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మోదీ మాటలున్నాయని ఎద్దేవా



ప్రధాని నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాస పాత్రుడైతే, సిసలైన విశ్వాస ఘాతకుడు నరేంద్ర మోదీ అని విమర్శించారు. మిగతా 2లో

## ఆ యువతి వల్లే ఢిల్లీ ఉగ్ర కుట్ర బయటపడింది

ప్రేమ విఫలమైన ఓ యువతి తన మాజీ ప్రియుడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడం వల్లే ఢిల్లీ ఉగ్రవాద కుట్ర బయటపడిందని పేర్కొన్నారు. 23వ హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిస్థితి లోతైన భద్రత లోపాలను ప్రతిబింబిస్తుందని అన్నారు. అనుమానితుల గురించి తనకు ఎలాంటి ముందస్తు సమాచారం రాలేదని తెలిపారు.జమ్మూకశ్మీర్‌లో ఓ యువతిని తన ప్రియుడు వదిలేడంతో ఆమె బాధపడిందని అన్నారు. అక్కడ వేర్పాటువాదులకు సంబంధించిన పోస్టర్లు తన మాజీ ప్రియుడు అతికించాడని ఆమె పోలీసులకు చెప్పినట్లు తెలిపారు. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆ నిందితుడి వెనుక మరికొందరు ఉన్నట్లు విచారణలో తేలిందని చెప్పారు. అందులో ఒక డాక్టర్‌కు కూడా వీళ్లతో సంబంధం ఉందన్నారు. ఈ ఉగ్రకుట్రలో భాగమైన ఆ డాక్టర్‌ను, ఈ నెట్‌వర్క్‌లో ఉన్న వాళ్లను పట్టుకునేలా ఈ దర్యాప్తు దారితీసిందని తెలిపారు

## పిల్లలకు బాల్యం చెదరనీయకుండా చేద్దాం

బుధవారం నుంచి అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణ ద్వారా పిల్లలకు వారి బాల్యం పోకుండా చూడచ్చని, తల్లిదండ్రులకు మరింత భరోసా ఇవ్వవచ్చని ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ విశ్వాసం వ్యక్తం చేశారు.2024 నవంబర్‌లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల ప్రకారం, 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, టిక్‌టాక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ సహా మొత్తం 10 ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ చట్టంలోని కీలక అంశం ఏమిటంటే, నిషేధాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా సోషల్ మీడియా సంస్థలదే. ఒకవేళ పిల్లలు నిబంధనలు ల్లంఘించినా, వారికి గానీ వారి తల్లిదండ్రులకు గానీ ఎలాంటి శిక్షలు ఉండవు. ఐఏఎన్‌ఎస్ కథనం ప్రకారం, ఈ నిర్ణయానికి మద్దతు తెలిపినందుకు ఆస్ట్రేలియా రాష్ట్రాల అధినేతలకు ప్రధాని అల్బనీస్ ఈరోజు లేఖ రాశారు. "ఆస్ట్రేలియాకు అవసరమైన సాంస్కృతిక మార్పు ఇదే" అని ఆయన పేర్కొన్నట్టు తెలిసింది.సోషల్ మీడియాలోని కొన్ని డిజైన్లు యువతను స్క్రీన్‌లకు అతుక్కుపోయేలా ప్రోత్సహిస్తున్నాయని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. 2025లో ప్రభుత్వం జరిపిన ఒక అధ్యయనంలో, 10-15 ఏళ్ల వయసున్న పిల్లల్లో 96 శాతం మంది సోషల్ మీడియా వాడుతున్నారని, వారిలో 70 శాతం మంది హింస, ఆత్మహత్యలను ప్రోత్సహించే కంటెంట్ వంటి హానికరమైన విషయాలను చూస్తున్నారని తేలింది. ఈ హానికరమైన ప్రభావాలను తగ్గించడమే ఈ నిషేధం ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం వివరించింది.

## కవిత ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదు

కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు.కవిత సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించి.. నియోజకవర్గ అభివృద్ధిపై విమర్శలు చేసిన నేపథ్యంలో.. దీనికి కౌంటర్‌గా కృష్ణారావు ఘాటు వ్యాఖ్యలు చేయటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.కవిత సోమవారం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలో పర్యటించి వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూకట్‌పల్లి హైదరాబాద్‌కు కామధేనువుగా మారిందని ఇక్కడ సుమారు రూ. 2,000 కోట్ల రూపాయల విలువైన భూములను గత ప్రభుత్వం విక్రయించినప్పటికీ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆమె విమర్శించారు.కవిత చేసిన ఈ విమర్శలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అదే స్థాయిలో, వ్యక్తిగత ఆరోపణలతో కౌంటర్ ఇచ్చారు. కవిత చరిత్ర ఏంటో తనకు బాగా తెలుసునని, ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కవిత సంగతి.. ఆమె భర్త సంగతి తనకు పూర్తిగా తెలుసునని అన్నారు. 'మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగలేవు' అని కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతోనే తాము ఇప్పటి వరకు కవితపై మాట్లాడలేదని స్పష్టం చేశారు.పార్టీలో కీలక నేత అయిన మాజీ మంత్రి హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టాలని కవిత ప్లాన్ వేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, కేటీఆర్‌ను అరెస్ట్ చేయించి ఆ తరువాత దోచుకు తినడానికే ప్లాన్ చేశారని మండిపడ్డారు. కవిత భర్త అక్రమాల చిట్టా తన వద్ద ఉందని కూడా కృష్ణారావు హెచ్చరించారు.

## ఏపీలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ

ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నామని తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెవెన్యూ శాఖపై అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ శాఖలో సమస్యలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు.ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7, 600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని ఈ సందర్భంగా మంత్రి అనగాని సోదాహరణగా వివరించారు.

## రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి

ఆయన అసమర్థత వల్లే దేశంలో విమాన సర్వీసులు కుప్పకూలాయని, అంతర్జాతీయంగా దేశ పరువు పోయిందని ఆరోపిస్తూ, మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. రామ్మోహన్ నాయుడి వైఫల్యం వల్లే దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విమానాలు రద్దయ్యాయని ఆరోపించారు. "మంత్రి ముందస్తు సమన్వయం, సమీక్షలు చేయకపోవడం వల్లే ఇండిగో వంటి సంస్థలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి. సమస్యపై స్పందించకుండా మీడియాకు ముఖం చాటేయడం సరికాదు" అని ఆయన డిమాండ్ చేశారు.మరోవైపు, ఆముదాలవలస వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ మరింత ఘాటుగా స్పందించారు. రామ్మోహన్ నాయుడును 'రీల్స్ మంత్రి'గా అభివరి?ంచారు.

## ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు... నిబంధనలు పాటించని ఏ సంస్థను ఉపేక్షించేది లేదు

దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని, అయితే ప్రణాళికా లోపాల కారణంగా ప్రయాణికులకు కలిగించిన తీవ్ర ఇబ్బందులకు సంస్థను బాధ్యుల్ని చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, నిబంధనలు పాటించని ఏ ఎయిర్‌లైన్స్ సంస్థను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సంక్షోభం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాలుష్య రహితం.. మన లక్ష్యం

పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాకుండా ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రత, పట్టణ నివాస యోగ్యతను తమ ప్రభుత్వం కీలకంగా చూస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "కాలుష్యాన్ని తగ్గించేందుకు విద్యుత్ వాహనాల వినియోగం"పై మంత్రి మాట్లాడారు. తమ ప్రభుత్వం కాలుష్య రహిత రవాణా(క్లీన్ మొబిలిటీ)ని కేవలం పర్యావరణ లక్ష్యంగా కాకుండా ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రత, పట్టణ నివాస యోగ్యతకు కీలకంగా చూస్తుందని చెప్పారు. 2047 నాటికి '0' ఉద్గార రవాణా(జీరో-ఎమిషన్ మొబిలిటీ)లో తెలంగాణ దిక్సూచిగా ఎదగాలని చెప్పారు. విద్యుత్ వాహనాలకు(ఈవీలు) భారీగా ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. 2026 డిసెంబరు 31 వరకు అన్ని ఈవీలకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ రుసుములో 100 శాతం మినహాయింపు ఇచ్చామని మంత్రి వివరించారు. . ప్రభుత్వం 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను(ఏటీఎస్) ఏర్పాటు చేస్తుందన్నారు. అధునాతన డ్రైవింగ్ శిక్షణ సంస్థలు, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు, ఉద్గార రహిత రవాణా(జీరో-ఎమిషన్ మొబిలిటీ), ప్రమాద రహిత(జీరో-ఫ్యాటాలిటీ) రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## వచ్చే నెల నుంచి రాష్ట్రానికి గోధుమలు, రాగులు

వచ్చే నెల నుంచి రాష్ట్రానికి గోధుమలు, అదనపు రాగులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, ప్రజాపంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషితో మనోహర్ భేటీ అయ్యారు. అనంతరం ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేషన్ బియ్యం నిల్వ కోసం రాష్ట్రంలో ఎఫ్‌సీఐ నుంచి అదనపు గోదాంలు ఏర్పాటుకి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అంగీకరించారని తెలిపారు. గతేడాది రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి.. 41 వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం బియ్యం సరఫరాను పర్యవేక్షించేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. తాము విజయవంతంగా అమలు చేస్తున్న విధానం గురించి కేంద్రానికి నివేదించగా.. వచ్చే నెల నుంచి పీడీఎస్ బియ్యం సరఫరాకు క్యూఆర్ ట్యాగ్ వినియోగించేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఏపీకి కేంద్రం అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. దీని ద్వారా బియ్యం అక్రమ రవాణాను అరికట్టవచ్చని తెలిపారు.

# అన్‌స్టాపబుల్ గా తెలంగాణ రైజింగ్

ఆకుపచ్చ చీర, నుదుటన ఎర్రని బొట్టు, కాళ్లకు కడియాలు, ముక్కుపుడక, మట్టి గాజులు, గుండు పూసల హారంతో అలంకరించారు. ఎడమ చేతిలో మొక్కజొన్న, గోధుమ, సజ్జ కంకులు పట్టుకుని చిరునవ్వుతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించారు. భూమి నుంచి మొత్తం 18 అడుగుల ఎత్తులో (12 అడుగుల విగ్రహం, 6 అడుగుల దిమ్మె) ఈ విగ్రహం ఉండనుంది. ఒక్కో విగ్రహం తయారీకి సుమారు రూ.17.50 లక్షలు ఖర్చు చేశారు. డిసెంబర్ 9వ తేదీని "తెలంగాణ తల్లి దినోత్సవం"గా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే నేడు విగ్రహాలను ఆవిష్కరించారు.చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్వాంగ్‌డాంగ్ రెండు దశాబ్దాల్లోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో ఆయన మాట్లాడుతూ, కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది తమ ఆశయమని అన్నారు.పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలను, అభిప్రాయాలను స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలనేది తమ ఆశయమని అన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడితే అసాధ్యమేమీ కాదని అన్నారు. అందరి సహకారంతో లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రమని, దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నప్పటికీ, 5 శాతం ఆదాయం ఇస్తున్నామని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని అన్నారు. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని అన్నారు.చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నామని అన్నారు. అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనాను అమలు చేయదలిచామని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు మాకు ఆదర్శమని అన్నారు.మహాత్మా గాంధీ, అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆదర్శంగా తమ అభివృద్ధి మార్గాన్ని రూపొందించుకుంటున్నామని, దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 2047 నాటికి భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 ఏళ్లు అవుతాయని, ఆ సమయానికి మనమేం సాధించగలమో చెప్పాలని నిపుణులను కోరామని ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని తెలిపారు. ఆ తర్వాత అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకుని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, వారందరికీ ధన్యవాదాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు.గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం అదృష్టంగా భావిస్తున్నామని, వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిరే?తలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, మంచి సానుకూల వాతావరణం ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని తెలిపారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9 శాతం జనాభా కలిగి ఉందని దేశ జీడీపీలో ఇక్కడి నుంచి దాదాపు 5 శాతం వాటాను అందిస్తున్నామన్నారు. 2047 నాటికి 10 శాతం వాటాను అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు.సమగ్ర తెలంగాణ అభివృద్ధి కోసం సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా 3 భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని సీఎం తెలిపారు. ఇందుకోసం అర్బన్ రీజియన్ ఎకానమీ పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (%ళాఖ=జు%), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ తీసుకొచ్చామన్నారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం ప్రస్తావించారు. గ్వాంగ్‌డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ప్రావిన్స్‌కైనా అతిపెద్దదని 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారని గుర్తు చేశారు.

## విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతున్నాం

సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మళ్లీ అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా అందిస్తున్నామని సీఎం వివరించారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అవకతవకలకు పాల్పడిందని తెలిపారు. దాని వల్ల అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర నిధులను ఇతర పథకాలుక మళ్లించిందన్నారు. విద్యుత్ చార్జీలను పెంచకుండానేపునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం రూ.9వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అయినప్పటికీ ఆ భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల యత్నిస్తోందన్నారు. విద్యుత్ చార్జీల భారం పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా నిలబెడుతున్నామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సామర్థ్యం పెంచుకుంటామని తెలియజేశారు. గతంలో పీపీఏల రద్దు వల్ల విద్యుత్ వాడకుండానే రూ.9వేల కోట్ల వ్యయం జరిగిందన్నారు.వైసీపీ పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వైసీపీ పాలకుల దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి పంట గుంటలు తవ్వామన్నారు. అంతేకాకుండా చెక్ డ్యాంలు కట్టామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాకే ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లగలిగామని సీఎం వివరించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టామన్నారు. రిజర్వాయర్లలో నేటికి 950 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ఎస్ఐపీబీల ద్వారా రూ.8 లక్షల కోట్లకు పైగా ఆమోదం తెలిపామన్నారు.ఇంగ్లీష్ మీడియం పేరిట విద్యా వ్యవస్థలో కూడా వైసీపీ పాలకులు డ్రామాలాడారన్నారు. విద్యా రంగ అనుబంధ అన్ని బిల్లులు కూడా పెండింగ్ పెట్టారని విమర్శించారు.చెత్తను వారసత్వంగా ఇచ్చారుఅంతేకాకుండా గత వైసీపీ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందన్నారు. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలనేది తమ లక్ష్యంగా పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేశామని తెలియజేశారు.పల్లె పండుగతో పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనను మెరుగుపరుస్తున్నాం అన్నారు.సాధారణంగా జీఎస్డీపీ దేశ స్థాయిలో గణిస్తారన్నారు. 2015 నుంచి ఏపీలో ఈ ప్రక్రియ ప్రారంభించామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనాన్ని నష్టం చేశారన్నారు. 2014-19 మధ్య 13.5 శాతంగా డెవలప్మెంట్ రేట్ ఉండేదన్నారు. 2019-24 మధ్య 10.32 శాతానికి పడిపోయిందన్నారు. ప్రతి త్రైమాసికం, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని డెవలప్మెంట్ చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ఆస్తులతో పాటు భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి మరీ అప్పులు చేశారని గుర్తు చేశారు.18 నెలల నుంచి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని, ప్రతి క్షణం కష్టపడ్డామని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడి వ్యయాన్ని భారీగా పెంచగలిగామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లామని తెలియజేశారు.విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

## ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ

తదుపరి భూసేకరణ ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.రాజధాని ప్రాంతంలో ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, ఇంజనీర్లతో కలిసి ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన నంతరం గుంటూరు చానల్ పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి వద్దకు వెళ్లారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణ పనులను చూశారు. అదే విధంగా అమరావతి రాజధాని రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతులపై కల్పన పనులను పరిశీలించి.. పనుల స్థితిగతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సూచించారు.అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ త్వరలోనే మంగళగిరి రహదారికి సీడ్ యాక్సెస్ రహదారిని అనుసంధానం చేయనున్నామని తెలిపారు. రాజధాని పరిధిలో పార్కులు, నీటి రిజర్వాయర్లు, రహదారులు వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని వివరించారు. వాటన్నింటికీ భూములు అవసరం పడతాయన్నారు. ఆ అవసరాలకు అనుగుణంగా తదుపరి దశలో రైతుల నుంచి భూములను సేకరిస్తామన్నారు. అందుకు ప్రతి రైతు స్వచ్ఛందంగా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే కొంత మేర లంక, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరించామన్నారు. వచ్చే మంత్రి వర్గ సమావేశంలో పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం ఆ భూములను కూడా సేకరిస్తామన్నారు. 11, 8 జోన్లలో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి వివరించారు. 66 వేల ప్లాట్లలో కేవలం 7 వేల ప్లాట్లకు మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ 30 నుంచి 60 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. రోజుకు వెయ్యి రిజిస్ట్రేషన్లను చేసేందుకు అధికారులను అందుబాటులో ఉంచామని తెలియజేశారు. రైతులు ముందుకొచ్చి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.అమరావతిలో లే అవుట్ రోడ్లు అన్ని ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయని... అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) రాజధానిలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో డ్రైనేజ్‌లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు.అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామన్నారు. లంక భూములు, అసైన్డ్ భూముల్ని సమీకరణకు తీసుకున్న వారి సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు ఇచ్చిన ప్లాట్ లు ఉన్న 11, 8 జోన్ల లో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.66వేల ఫ్లాట్స్‌లో 7వేల ఫ్లాట్స్ మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్‌లు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు రిటర్నబుల్ ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్‌ను రోజుకు 30 నుంచి 60 మంది చేసుకుంటున్నారని చెప్పారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ఫ్లాట్స్‌లో కుటుంబ సభ్యుల సమస్యలు ఉన్నవి ఉన్నాయన్నారు. విదేశాల్లో ఉన్న వాటితో పాటు ఇతరత్రా రిజిస్ట్రేషన్‌లు రోజుకు వెయ్యి చేసేలా అధికారులను అందుబాటులో పెట్టామన్నారు. రైతులు ముందుకొచ్చి ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి కోరారు. 11, 8 జోన్‌లలో పనులు తొందరలోనే ప్రారంభించినున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగ్ అనుకున్నామని....ఫేజ్ వైజ్ కాదని మంత్రి నారాయణ పేర్కొన్నారు.కాగా.. రాజధానిలో పర్యటించిన మంత్రి నారాయణ.. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన పనులను పరిశీలించారు.

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే... సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే

దేశ మొదటి ప్రధానిపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమర యోధులను, దేశ చరిత్రను తీవ్రంగా అవమానించినట్లే అని పేర్కొన్నారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని దెబ్బకొడుతునట్లే అని స్పష్టం చేశారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మత విద్వేషాలను రెచ్చగొట్టినట్లే అని వ్యాఖ్యానించారు.స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు శిక్ష భరించిన నెహ్రూ మీద.. సిద్ధించిన స్వాతంత్ర్యంలో 12 ఏళ్లుగా పదవిలో ఉంటూ రాజభోగం అనుభవిస్తున్న మోదీ మాట్లాడడం సిగ్గుచేటు అని వైఎస్ షర్మిల విమర్శించారు. మోదీ మాటలు దెయ్యాలు వేదాలు వర్ణించడంతో సమానమని అన్నారు. బ్రిటీష్ పాలన అంతానికి జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పూర్వీకులు ఎక్కడ అని ప్రశ్నించారు. మత ఛాందస వాదులు ఏనాడైనా వందేమాతరం ఉచ్చరించారా అని నిలదీశారు. కనీసం ఎప్పుడైనా జాతీయ పతాకానికి %=ూా% సెల్యూట్ కొట్టిందా అని ప్రశ్నించారు. 2002 వరకు RSS కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జెండా ఎగిరిందా అని అడిగారు.బెంగాల్ ఎన్నికల కోసం ప్రజల మధ్య మరోసారి విభజన తెచ్చేందుకు, విచ్ఛిన్నకర శక్తులను ఉసిగొల్పేందుకు జాతీయ గీతాన్ని వాడుకుంటున్నారని వైఎస్ షర్మిల ఆరోపించారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తున్నారని అన్నారు. వ్యవస్థల మీద బీజేపీ అజమాయిషీ చర్చ రాకుండా నెహ్రూజీని దోషిగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. విభజించు - పాలించు సిద్ధాంతాలను మళ్లీ ఆచరిస్తున్న మోదీ మరో అభినవ బ్రిటీషర్ అని వ్యాఖ్యానించారు. జాతీయగీతాన్ని, వందేమాతర స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టంచేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు. స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా 'వందేమాతరం' అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?" అని షర్మిల నిలదీశారు.వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'విభజించు - పాలించు' సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు. ప్యూర్, క్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని విభజించి ప్రణాళికలు చేపట్టామని చెప్పారు.భారత్ ఫ్యూచర్ సిటీలో రెండవరోజు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం కోసం మూలధనం, ఉత్పాదకత పెంచడం అంశంపై జరిగిన చర్చలో భట్టి మాట్లాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందున్నామని ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై దృష్టి పెట్టామన్నారు.అంతకు ముందు ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని ఇందులో అంశాల వారీగా ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీలు మా విజన్ చూసి ఓర్వలేక పోతున్నారని దుయ్యబట్టారు. పెట్టుబడులు రావడం నిరంతర పక్రియ అన్నారు.

## రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్.. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమా?

ఆయన మండిపడ్డారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాటు నియంత పాలన చేశారు. ఆయన కుటుంబం చేతిలో పదేళ్లు తెలంగాణ బంధీ అయ్యింది. కేసీఆర్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఏదో మార్పు చేస్తారని కాంగ్రెస్‌కు ఓటు వేశారు. అంతే కానీ కాంగ్రెస్ పార్టీపై ప్రేమతో కాదు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు. ప్రస్తుతం ఆయన రెండేళ్ల పాలన పై ఉత్సవాలు చేస్తున్నారు. ఏ ముఖం పెట్టుకుని రేవంత్ రెడ్డి ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు? రేవంత్ రెడ్డి ప్రతీ సందర్భంలో ఫ్రీ బస్సు, సన్న బియ్యం రెండే విషయాలు చెబుతున్నారు. ఆ సన్న బియ్యంలో కేంద్రం వాటా ఉంది. కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారు అంతే. పరిపాలనలో మార్పు రాలేదు. తెలంగాణలో ఇంకేమీ మారలేదు. ఏ రంగంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరాడు. ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా రండి. మా కార్యకర్తలు సమాధానం చెబుతారు. ప్రెస్ క్లబ్ కైనా, ఇంకా ఎక్కడికైన పర్వాలేదు. మా ప్రశ్నలకు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. భూములు, మద్యం అమ్మకపోతే ప్రభుత్వం నడవని పరిస్థితి ఏర్పడింది. ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఒకసారి చదువుకోవాలని సూచిస్తున్నా.బెల్ట్ షాపులు మూసివేస్తామని చెప్పారు.. ఏమైంది? రేవంత్ రెడ్డి ప్రజల దృష్టి మళ్ళించే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్‌కి తేడా లేదు. రెండు కుటుంబ పార్టీలే, అవినీతి పార్టీలే, ఎమ్మెల్యేలను ఫిరాయింపు చేసే పార్టీలే అంటూ కిషన్ రెడ్డి మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నమ్మించి నట్టేట ముంచింది. తెలంగాణ సమాజం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది. ప్రజల దృష్టిని మళ్లించి మోసం చేయడానికి సీఎం రేవంత్ కుట్రలు చేస్తున్నారు. వంచించడమే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ. హైడ్రా పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో గతంలో దృష్టి మళ్ళించారు. ఇప్పుడు రైజింగ్ తెలంగాణ పేరుతో ప్రజల ఫోకస్ మళ్లిస్తున్నారు. కరప్షన్ లో, డ్రగ్స్, గన్ కల్చర్ లో తెలంగాణ రైజింగ్ అవుతోంది.ఏ హామీని అమలు చేశారని విజయోత్సవాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఏ ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళలకు ఇస్తామన్న ఏ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఈరోజు (ఆదివారం, డిసెంబర్ 7వ తేదీ) నల్లగొండ బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. 'పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌కి ఏ మాత్రం తేడా లేదు. దేవుడిపై ప్రమాణం చేసి హామీలు ఇచ్చిన రేవంత్ ఎన్నింటిని అమలు చేశారో చెప్పాలి, ఒక్క నిరుద్యోగికి కూడా భృతి ఇవ్వలేదు. సన్నబియ్యంలో కేంద్రం 43 రూపాయలు ఇస్తోంది. రాష్ట్ర వాటా కేవలం 15 రూపాయలు మాత్రమే ఇస్తోంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లక్షన్నర కేంద్రం వాట కింద ఇస్తోంది. మహిళలకు ఇస్తామన్న ఏ హామీని అమలు చేయలేదు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట, డిసెంబర్ 09,(అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మండలంలోని ఇమాంపేట గ్రామంలో ప్రభుత్వంలో లేని వారు ఎలాంటి నిధులు తీసుకురాలేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోంది. ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు సాకారం అయ్యాయి. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం. ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాలి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా ఉంటేనే గ్రామ అభివృద్ధికి ఎక్కువ నిధులు వస్తాయి. తొలుత ఇమాంపేట ప్రజలు డప్పు, చప్పుళ్ళు, కోలాటాలు, డీజే లతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అభ్యర్థి కొండ ఆంజనేయులు సంధ్య కి మద్దతుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి నరేందర్ రెడ్డి, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి గోపయ్య, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నకిరేకంటి బాలకృష్ణ, మాజీ సర్పంచ్ పాముల ఉపేందర్, నాయకులు సతీష్, నాశబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలన గ్రామాల అభివృద్ధి మన లక్ష్యం..

అధికార పార్టీకి ఓటేద్దాం – అభివృద్ధికి బాటేద్దాం...

కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



**కరక గూడెం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో డిసెంబర్ 11వ తేదీన అనగా గురువారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కరకగ్ గూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇగ్బాల్ హుస్సేన్ మీతో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలని ఈ ప్రకటన చేయడం జరిగింది. ఈ ఎన్నికలు మీ గ్రామ అభివృద్ధికి, మీ కుటుంబ భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి మీ గ్రామానికి ఎల్లప్పుడూ మీతో కలిసి నిలబడే,సమస్యలు పరిష్కరించే,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాలుపంచుకుని మీకు నచ్చిన సరైన వ్యక్తిని ఎంచుకునే అవకాశం ఇది..కావున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి– సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, గ్రామ అభివృద్ధి దిశలో ముందడుగు వేయడానికి మీరు తగిన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ %ఠ% వార్డు మెంబర్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మీ అమూల్యమైన విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను

# దానంపల్లి గ్రామంలో వరి పంట - చిరు సంచుల రకాల పంపిణీ



**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు అందోలు మండలం దానంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం(ఏరువాక కేంద్రం) ఆధ్వర్యంలో వరి పంటలో చిరుసంచుల రకాలను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.%ఖ%.అరుణ , డా.%ూ%. నిర్మల %ఖ%.రాహుల్ విశ్వకర్మ రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. వరి పంటలో ప్రస్తుతం చిరు సంచుల ప్రయోగ దశలో ఉన్న కంపాసాగర్ పరిశోధన స్థానం నుండి %ఖూ% -10329 అనే రకం దొడ్డు గింజ కలిగి, పంట కాలం 120-125 రోజులు కలిగి త్వరగా కోతకు వచ్చును, ఈ రకం వానాకాలంకు యాసంగి రెండు పంట కాలాలకు అనువైన రకం, అక్కి తెగుల్ని సుడిదోమను మధ్యస్థంగా తట్టుకోనును అని శాస్త్రవేత్తలు రైతులకు తెలియజేయడం జరిగింది. %ఖూ% - 10631 మరొక సన్న గింజ రకం,వానాకాలంకు మరియు యాసంగి రెండు పంట కాలాలకు అనువైన రకం, చౌడు నేలలను మధ్యస్థంగా తట్టుకొని మంచి దిగుబడి ఇచ్చే రకం అని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు బంకుల కిష్టయ్య, బంకుల నర్సింలు, యంగ్ ప్రొఫెషనల్ %ూ% 1 - ఎస్.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు .

# బుడిగజంగాల కాలనీలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విద్యార్థులకు పలకల పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు....





**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** య కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బుడిగ జంగాల కాలనీలో గల అంగన్వాడి పాఠశాలలో విద్యార్థులకు పలకల పంపిణీ, మిఠాయిలను కాంగ్రెస్ పార్టీ నాయకులు వానరాశి మార్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబం నుండి దేశ రాజకీయాలను శాసించి, ప్రధానమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన గొప్ప ప్రజానాయకురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, నాయకులు కట్టెగుమ్మల సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, ఎగ్గిడి శ్రీశైలం, మోతే మల్లయ్య, వెంకటేష్, కంసాని మహేష్, వానరాశి మత్తయ్య, మోతే తిరుపతి, అంగన్వాడి ఉపాధ్యాయులు ఝాన్సీ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఫీచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ వేదిక నుండి ముఖ్యమంత్రి పర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 5.8 కోట్లతో ప్రభుత్వం రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, అధికారులు, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు....

# ఖబరస్థాన్ లో పిచ్చి చెట్లను తొలగించాలని వినతి

షేక్ ఇస్మాయిల్



**యర్రగొండపాలెం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం పట్టణానికి చెందిన జామియా మసీదు వీధి ఈద్గా లోని ముస్లిం ఖబరస్తాన్ లో అడవి తలపించేలా పిచ్చిచెట్లు ఎక్కువగా ఉండటం వలన ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తులు ఎవరైనా చనిపోయినప్పుడు ఇక్కడ ఖననం చేయడానికి చాలా ఇబ్బందిగా ఉంది. చెట్లు ఎత్తుగా గుంపుగా ఉండటం వలన విష సర్పాలు ఉండే అవకాశం ఉంటుందని దారి మార్గం కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని అధికారులు ఈ విషయంపై స్పందించి చెట్లను తొలగించి ముస్లిం సమాజానికి సహాయం చేయవలసిందిగా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కోరారు.

# వందేమాతరం గేయ లక్ష్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలి

లోక్సభలో భువనగిరి ఎంపీ చామల...



**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** వందేమాతరం జాతీయ గేయం పై మంగళవారం నాడు లోక్సభలో జరిగిన చర్చలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలుగులో మాట్లాడుతూ వందేమాతరం గేయం బకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయ లక్ష్యాలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. లోక్సభలో కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీల నాయకులను తిట్టడానికి శీతాకాల సమావేశాలను అధికార బిజెపి పార్టీ ఏర్పాటు చేసినట్లుగా ఉందని ఆరోపించారు. వందేమాతరం గేయాన్ని రవీంద్రనాథ్ ఠాకూర్ 1896లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సెషన్స్ లో పాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 197లో బికాచీ, జర్మనీలో జాతీయ జెండాపై వందేమాతరం రాసి బెర్లిన్ లో ఎగురవేశాలని చెప్పారు. కాంగ్రెస్ వందేమాతరం పూర్తిని నిరంతరం ప్రజల్లోకి తీసుకు వెళ్తుందని అన్నారు. రవీంద్రనాథ్ ఠాకూర్ చేత వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ పార్టీ పాడించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 1937 సంవత్సరాన్ని తీసుకొని దేశ ప్రజల ముందు జవహర్లాల్ నెహ్రూను, కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టించే విధంగా బిజెపి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. వందేమాతరాన్ని భవిష్యత్తు తరాలకు తీసుకువెళ్లాలని ఉద్దేశం బిజెపికి లేదు అని ఆరోపించారు. జవహర్లాల్ నెహ్రూ వల్లనే వందేమాతరంలోని కొన్ని పదాలు తీసివేసినట్లుగా బిజెపి దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, ఆచార్య నరేంద్ర దేవ్ కమిటీ భారత దేశ ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొన్ని పదాలను మార్చాలని రవీంద్రనాథ్ ఠాకూర్ కు సూచించారని తెలిపారు. వందేమాతరం పై దేశ ప్రజలకు వాస్తవాలు తెలిసేందుకు ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలు దోహదపడి, బిజెపి అసత్యాలను ప్రజల్లోకి తీసుకువెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. డాలర్ తో రూపాయి విలువ పడిపోయి, ఇండిగో విమానాల సంస్థ వలన ప్రయాణికులు ఏర్ పోర్టులో పడిగాపులు కాస్తున్నారని వివరించారు. ఢిల్లీలో వాయి కాలుష్యం అతి తీవ్రస్థాయిలో ఉండి, వృద్ధులు, ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చిన్నపిల్లలు పాఠశాలలకు సైతం వెళ్లాలని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 1947 కంటే ముందు జరిగిన అంశాల గురించి, వికసిత భారత్ 2047 గురించి పాలకులు మాట్లాడుతున్నారు తప్ప ప్రజా సమస్యలు, దేశంలో ఉన్న పరిస్థితులపై దేశ అత్యున్నతమైన పార్లమెంటులో చర్చ జరగాక పోవడం దురదృష్టకరమని అన్నారు. ఎవియేషన్ మినిస్టర్ దేశ ప్రజలకు ఈ విషయంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డాలర్ విలువ ఎందుకు పెరిగిందో చెప్పాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పై కేంద్రం ప్రజలకు బహిరంగ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 15 రోజుల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపై చర్చ జరగడంలేదని ఆరోపించారు. నెహ్రూ చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నెహ్రూ చరిత్రను చెరిపివేయడం బిజెపి తరం కాదని అన్నారు. నెహ్రూ ఈ దేశ మొదటి ప్రధానిగా పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చి, ఐఐటి, ఐఐఎం, ఉక్కు పరిశ్రమలు, బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్, ఎల్ఐసి లాంటి సంస్థలను నెహ్రూ ప్రభుత్వ హయాంలో నెలకొల్పిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రైతుల కోసం బక్రానంగల్, నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టులను కట్టిన నెహ్రూ చరిత్రను చెరిపి వేయగలరా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వికసిత భారతలో అన్ని రాష్ట్రాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 రైజింగ్ లో భాగంగా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. త్రీ ట్రిలియన్ ఎకనామికి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ కు మాత్రమే నిధులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 18 వ లోక్ సభలో ఇతర పార్టీలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఆయా పార్టీలను మజ్జిగ చేసుకోవడానికి ఆ రాష్ట్రాలకు నిధులు ఇవ్వడంతో పాటు అన్ని రాష్ట్రాలకు నిధులు కేటాయించి, ప్రాజెక్టులు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కలిసి ట్రిబుల్ ఆర్, మెట్రో రెండవ దశ, మూసి పునర్జీవం పై చర్చించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. వికసిత భారత్ తో పాటు తెలంగాణ రైసింగ్ను కలిపి ముందుకు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.....

# ప్రజా ప్రభుత్వానికి దీవెనలు అందించే, ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలి







ప్రజలను కోరిన ప్రభుత్వ విప్...





**యాదగిరిగుట్ట డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు దీవెనలు అందించి, ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరబలయ్యయ్య ప్రజలను కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయన సైదాపూర్, మాసాయిపేట, గౌరయిపల్లి, సాధువెల్లి, కాచారం, ధర్మారెడ్డి గూడెం, చిన్న కందుకూరు, పెద్దకందుకూరు, చోల్లేరు, వంగపల్లి, రామాజిపేట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను ఈ ప్రజా పాలనలో అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపి స్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని ఇందిరమ్మ ఇండ్లు,నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని ప్రజలు చెప్తుంటే సంతోషంగా ఉందన్నారు. మతం పేరుతో బీజేపీ పార్టీ అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బీఆర్ఎస్ గెలవాలని చూస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రలోభాలకు ప్రజలు గురికారని చెప్పారు. ప్రజల మద్దతుతో నియోజకవర్గంలో 90 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకోబోతున్నామని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు రుణమాఫీ, రైతులకు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టు వివరించారు. ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సామాజిక న్యాయంప్రతి ఒక్కరికీ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్, వార్డు సభ్యుల పోటీదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.....

# పోరాట వీరుల చరిత్రను మరొస్తే ఏ ప్రభుత్వమైనా కాలగర్భంలో కలుస్తుంది




బి.ఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేసే వరకు పోరాటాలు ఆగవు

ఎంసిపిఐ(యు) రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**సూర్యాపేట, డిసెంబర్ 09,(అఖండ బూమి న్యూస్):** పోరాట వీరుల చరిత్రను మరిస్తే ఏ ప్రభుత్వం అయినా కాలగర్భంలో కలుస్తుంది అని ఇదివరకు ఆ సందర్భాలు ఉన్నాయని ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశాలి భవన్ లో ఎంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ వరికుప్పల వెంకన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది .వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చరిత్రను భావితరాలకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ రెండవ దశకు బి.ఎన్ పేరు పెట్టాలని, సూర్యాపేట జిల్లా కు బి.యన్ పేరు పెట్టాలని, హైదరాబాద్ బిఎన్ విగ్రహం పెట్టాలని, బి.ఎన్ పేరుతో 5 ఎకరాలలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని చరిత్ర పాఠ్యాంశాలలో బి.ఎన్ చరిత్రను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరిపిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మనం సుధాకర్ మాట్లాడుతూ. నాడు నిజాం పాలనలో వెట్టి చాకిరి నిర్మూలనకు జరిగిన మహోత్తర పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు ఆయుధం చేతపట్టి పోరాటం చేసి వెట్టిచాకిరి నిర్మూలనతో పాటు దున్నేవానికి భూమి పంచి గ్రామ స్వరాజ్యాల పాలనకు దారులు వేశారని వాయిదా పోరాట చరిత్ర బి ఎన్ గారి చరిత్ర ఒకటేనని కొనియాడారు. ఆయన ను ఈ పోరాటాల గడ్డమీద రించకుండా ఏ చరిత్ర లేదని అన్నారు. అలాంటి చరిత్ర గలిగిన గొప్ప ప్రజా యోధున్ని నాటి నుండి పాలకవర్గాలు విస్మరిస్తూ వస్తున్నాయని ఆరోపించారు. గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బి ఎన్ గురించి వారి చరిత్ర గురించి చేసింది లేక ఈనాడు తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడిందని అన్నారు. అలాగే ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో బిఎన్ గడ్డమీద బి ఎన్ చరిత్రను కనుమరుగు చేసే దిశగా ఎస్ఆర్ఎస్పీకి బీఎన్ గారి పేరు పెట్టకుండా దామోదర్ రెడ్డి పేరు పెట్టడం కాంగ్రెస్ పార్టీ కుట్రబుద్ధితమైన విధానమేనని ఆరోపించారు. చరిత్రలో ప్రజల మదిలో బి ఎన్ ఉంటే చట్టబద్ధంగా లేకుండా చేయడమే ఈ ప్రభుత్వాల విధానాలని ఆరోపించారు. ఎస్సారెస్పీ రెండవ దశకు బి.ఎన్ పేరు పెట్టాలని ట్యాంక్ బండ్ పై విగ్రహం పెట్టాలని అనేక డిమాండ్లను ప్రభుత్వం ముందు పెడితే నిమ్మకు నీరు పట్టినట్లు వ్యవహరిస్తుందని, చరిత్రను కనుమరుగు చేసే దిశగా ప్రభుత్వం వివరిస్తుందని అన్నారు. ఇదే జరిగితే ప్రజలు విస్మరిస్తే ప్రభుత్వం యొక్క చరిత్ర కనుమరుగవుతుంది అని అన్నారు ఇప్పటికైనా ప్రజలు మేధావులు రాజకీయ పక్షాలు శ్రేయోభిలాషుల మైండ్ మేరకు ప్రభుత్వం బి ఎన్ స్మార్త స్మృతి చిహ్నాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ**

నాడు దొరల పాల నలో విముక్తి కోసం తుపాకీ పట్టింది బి ఎన్ ఎ అని ఆ తరువాత ప్రజల హక్కుల కోసం చట్టసభలలో మైక్ పట్టింది బి ఎన్ ఎ అని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు అన్ని తెలిసి కూడా కమ్యూనిస్టు యోధుల పట్ల నిర్లక్ష్యం వాయించడం తగదని అన్నారు. ఈ పోరాటం మట్టి వాసన యావత్తు ప్రపంచ ఉద్యమాలను ఆకర్షించిందని దాని చరిత్రలో బి ఎన్ ఉన్నారని ఆయన లేని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర లేదని ఆయన విస్మరిస్తే ప్రజల చరిత్రను విస్మరించినట్లు అవుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా బీ ఎన్ చరిత్రను బావి తరాలకు భావితరాలకు అందించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని అందువలన ప్రభుత్వ ప్రతిష్టత పెరుగుతుందని లేనియెడల చరిత్రను స్మరిస్తే ప్రజలు పతనం చేస్తారని అన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ బీఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలు బలపడనున్నాయని అందుకు వామపక్ష కమ్యూనిస్టు పార్టీలతో పాటు అనేక సామాజిక శక్తులు మేధావులు జర్నలిస్టులు ఏకమవుతున్నారని అది బలపడకముందే ప్రభుత్వం బీఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటుచేసి తన గౌరవాన్ని కాపాడుకోవాలని ఎడల ప్రజల ఆగ్రహాన్ని సావిచూడవలసి ఉంటుందని. ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ సిపిఐ నాయకులు దంతాల రాంబాబు మాస్ లైన్ నాయకులు గొడ్డలి నరసయ్య జర్నలిస్టు దేగల జనార్ధన్ బిఆర్ఎస్ నాయకులు. వై వెంకటేశ్వర్లు అడ్వకేట్ అయోధ్య తెలంగాణ మహాసభ నాయకులు వెంకట్ యాదవ్ బయ్య మల్లికార్జున్ బొమ్మిడి లక్ష్మీనారాయణ బుద్ధ సత్యనారాయణ బూర రాములు చినపంగి నరసయ్య ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న నక్క శ్రీనివాస్ ఎలుగురి రమేష్ బచ్చుకోటయ్య మోరపాక ఉగ్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ రూరల్ ఖాజీగా హజ్రత్ మౌలానా సైపుల్లా రషాది ఎంపిక..

నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య మైనార్టీల సన్మానాలు..

**నందికొట్కూరు డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం మరియు రూరల్ ఖాజీగా పట్టణానికి చెందిన హజ్రత్ మౌలానా మహమ్మద్ సైపుల్లా రషాదిని రాష్ట్ర కూటమి ప్రభుత్వం నియమించింది. మంగళవారం అల్లూరు గ్రామంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమరెడ్డి చేతుల మీదుగా నియామక ధృవపత్రం ను రషాదికి అందజేశారు.సుమారు 10 సంవత్సరాలపాటు ఖాజీగా ఆయన సేవలు అందించనున్నారు. ఈ నియామకంపై మైనార్టీ సమాజం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మద్దూరు హరి సర్వోత్తమరెడ్డిలను పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.తరువాత, నియామక పత్రం అందుకున్న హజ్రత్ సైపుల్లా రషాదిని కూడా గ్రామానికి చెందిన మైనారిటీ సోదరులు పూలమాలలు వేసి సన్మానించారు. నందికొట్కూరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని, ధార్మిక మార్గం చూపుతూ మానవతా విలువలను నిలబెట్టే వ్యక్తి సైపుల్లా రషాదని నాయకులు అభినందించారు.కార్యక్రమంలో , మాజీ ఎంపీటీసీ ఖాజా మొహిద్దీన్, టీడీపీ నాయకులు లాడెన్, అబ్దుల్ రజాక్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణకోసమే 'సంజీవని' : ప్రత్తిపాటి

## 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజలెవరూ తమ ఆరోగ్య సమస్యలపై అధైర్యపడవద్దని, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యసేవల్ని కూటమిప్రభుత్వం ఉచితంగానే అందించబోతోందని, రాష్ట్ర ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం, లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) నగదు చెక్కుల్ని పంపిణీ చేసి, వారి కుటుంబపరిస్థితులు..అనారోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల సమగ్ర ఆరోగ్య బీమా**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరక ఆరోగ్య బీమా అందించే విప్లవాత్మక యూనివర్సల్ హెల్త్ పాలసీని అందిస్తూ సంజీవని పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త పథకానికి శ్రీకారం చుట్టునన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల సమగ్రఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆయన చేస్తున్న ఆలోచన. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన దిశగా కొనసాగుతున్న ఆయన పనితీరును ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి కోరారు. సంజీవని పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా చిత్తూరు జిల్లాకుప్పంలో అమలుచేసి సత్ఫలితాలు సాధించారని, త్వరలోనే రాష్ట్రమంతా అమల్లో పెట్టనున్నట్టు మాజీమంత్రి పేర్కొన్నారు.

**ప్రజల నుంచి వినతులు స్వీకరణ..**

సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన అనంతరం.. తనను కలిసేందుకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి..వారి విజ్ఞప్తులు పరిశీలించి, సమస్యల్ని అధికారులకు తెలియచేశారు. వారంలో సమస్యలు పరిష్కారం కావాలని, అర్జీదారులతో నేరుగా తానే మాట్లాడతానని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టం చేశారు. రోడ్లు..డ్రైనేజ్ లనిర్మాణం.. పింఛన్లకు సంబంధించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి యంత్రాంగానికి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,**

పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, అంబటి సోంబాబు , కోడె హనుమంతరావు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామివారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగానిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందనిచెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# అందరూ పర్యావరణ హిత జీవన శైలి అలవర్చుకోవాలి



ఎపి నేషనల్ గ్రీన్ కోర్



**యర్రగొండపాలెం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర డైరెక్టర్ పి స్రవంతి వై పాలెం..మంగళ వారం పర్యావరణ విద్యపై 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు యర్రగొండపాలెం మండలం లోని కె జీ బి వి,ఏపిటిడబ్యుయస్ ,నలందా, చైతన్య , కృష్ణ వేణి పాఠశాలల్లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మిషన్ లైఫ్ 2023-28లో భాగంగా పర్యావరణ హిత జీవన శైలిని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, ఎపి ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ విద్యా కార్యక్రమం (ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం) అమలు చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణంలో వస్తున్న మార్పులు, కాలుష్య కారకాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుట్టిన రోజు ఇతర వేడుకల రోజు మొక్కలు నాటాలనీ కోరారు.చెట్లను పెంచాల్సిన ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చెట్లు తరిగి పోవడం వలన వాతావరణ సమతుల్యత, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మల్లు నాయక్ మాట్లాడుతూ వ్యర్ధ పదార్థాల మేనేజ్మెంట్ అందరూ తెలుసుకొని ఉండాలి అన్నారు.ఆమె వెంట మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు, మల్లు నాయక్ లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యనారాయణ ,శివకుమార్, శాఖమూరి శ్రీనివాస్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పద్మజ, తిరుమల దేవి, కృష్ణ, లక్ష్మీ, సురేష్ పాల్గొన్నారు.యన్ జీ సి డైరెక్టర్ పర్యటనకు గుర్తుగా అంతకుముందు నలందా స్కూల్లో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు . అన్ని పాఠశాలల్లో %బాజ% విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, పరీక్షలలో మెలుకువలు, తెలియజేసి మోటివేషన్ కలిగించారు.

# గంగపాలెం, నరసాయపాలెం రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలోని గంగ పాలెం, నరసాయపాలెం రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండవ విడత రాని అర్హులైన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప లో తామర పురుగు ఉధృతి నివారణకు నీలం రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలని, బొప్పాయి పంటలో సూక్ష్మ పోషకాలు వాడాలని సూచించారు. పండ్ల తోటలు, కూరగాయల పంటలు పూల తోటలు సాగు చేయాలని, రాయితీ పథకాలు వినియోగించుకోవాలని తెలిపారు. కొత్తగా ప్రభుత్వం వెదురు బొంగు సాగుకు రాయితీ హెక్టారుకు 60 వేల రూపాయలు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# నల్లల తమ్మయ్య చెరువు మరమత్తు పనులు చేపట్టాలని రైతులు ఆవేదన







**ఏలేశ్వరం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం యర్రవరం లోగల నల్లల తమ్మయ్య చెరువు పల్లపు, మెరక, నీటి సరఫరా అయ్యే కుచాలు శిధిలావస్థకు గురి అవుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 654 ఎకరాల వ్యవసాయ పంట పొలాలకు ఈ చెరువు ద్వారాసాగు నీరందేదని తెలిపారు. రాను రాను ఈ చెరువు పొర్లు, పల్లపు, మెరక కుంచాలు శిధిలం అవుతున్నా సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించకపోవడం దురదృష్టకరమని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా రైతు మైరాల కనకారావు మాట్లాడుతూ. పర్యవేక్షణ లోపంతో నల్లల తమ్మయ్య చెరువు ఆక్రమణలకు గురవుతుందని, తెలిపారు. వర్షాకాలంలో పంటలు మునిగిపోవడం, నీటి ఎద్దడి సమయంలో చెరువులో నీళ్లు లేకపోవడం ఈ సమస్యల వల్లే జరుగుతున్నాయని ఆవేదన చెందారు. యర్రవరం నుండి పేరవరం గ్రామానికి రైతులు రాకపోకలు జరిపేందుకు ఈ చెరువు వద్ద చెక్ డాం కడితే రెండు గ్రామాలు రైతులకు వీలుగా ఉంటుందని సూచించారు. చెరువులో పెరుగుతున్న గుర్రపు డెక్కను తొలగించి మరమ్మతులు చేపట్టి రైతులకు నీరదించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

# విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బద్దిరెడ్డి గోవింద్







**ఏలేశ్వరం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరంలో నూతనంగా ఎన్నిక కాబడిన శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యవర్గం సభ్యులలు రాష్ట్ర యువజన విభాగకార్యదర్శి బదిరెడ్డి గోవింద్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షుడు గెద్ద అప్పన్న, ఉపాధ్యక్షుడు ధనేడి చిన్న, లను శాలువా, పూలమాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ వైసిపి నాయకులు, పేకాల జాన్, జువ్విన వీర్రాజు, గొడుగు నాగేంద్ర, గుండిబెల్లి చక్రం, ఆకుల అనంద్,దత్తి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే కఠిన చర్యలు తప్పవు,రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్.



**ఆలమూరు, డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడం వల్ల మరణించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున ఇకపై హెల్మెట్ ఎవరు వాడకపోయినా కఠిన చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ హెచ్చరించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ వారి ఉత్తర్వులు మేరకు, కొత్తపేట డిఎస్పీ వారి ఆదేశాల మేరకు మండల కేంద్రం ఆలమూరు కొత్తూరు సెంటర్లో మంగళవారం సి ఐ,స్థానిక ఎస్సై జి.నరేష్ తో కలిసి హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలై మరణిస్తున్నారని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందువల్ల ఇకపై ఈ హెల్మెట్ వినియోగం పై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా హెల్మెట్ వాడకపోతే కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. దీనిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు.అందువల్ల కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. మేము నెమ్మదిగా వెళతాము ప్రమాదాలు ఉండవనుకోవడం తప్పని ఎదుటివారి వల్ల కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ఈ హెల్మెట్ ను ఖచ్చితంగా వాడాలన్నారు. మనం వాడే సెల్ ఫోన్ భద్రతకే ఖరీదైన రక్షణ గార్డులు ఏర్పాటు చేస్తామని అలాంటిది ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున తలకు ఖచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సిఐ విద్యాసాగర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై సూర్యచంద్రరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా. సిఐటియు18.వ. మహాసభలు.

## విశాఖపట్నం లో జరగబోయే సభను జయప్రదం.చేయ్యండి.



**శ్రీశైలం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పనిచేయుచున్న. పారిశుద్ధ్య కార్మికుల కు సమావేశం. నిర్వహించడం జరిగింది. సమావేశానికి గవర్నమెంట్ హాస్పిటల్ యూనియన్ అధ్యక్షురాలు బెజవాడ మరియమ్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిఐటియు.శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం. నాగరాజు.సిఐటియునంద్యాల జిల్లా. నాయకులు.మునిపాటి చిన్న మారెన్న.మాట్లాడుతు. ఆల్ కాంట్రాక్ట్ మరియు.ఔట్సోర్సింగ్ కార్మికులకి. కనీస వేతనం చట్టాన్నిఅమలు చేయాలి. నిత్యవసర ధరల పెరిగిన నేపథ్యంలో కనీస వేతనం 26,000 ఇవ్వాలి .ఉద్యోగ భద్రత కల్పించాలిఈపిఎస్ .ఈఎస్ఐ . సక్రమంగా ప్రతి నెలక్రమం తప్పకుండా చేయాలి .ప్రతినెల వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం సిఐటియు అఖిలభారత 18వ మహాసభల కరపత్రం ప్రచారం చేశారు.ఈ కార్యక్రమానికి సిఐటియు పరిశుద్ధ కార్మికులు. నారీ మరియమ్మ జే.లక్ష్మీనారాయణమ్మ.పప్పుల సుబ్బలక్ష్మి. బుదాల కళావతి.వాసం లక్ష్మి.సి.హెచ్ సునీత .జడ్డా విశ్రాంతమ్మ . కార్యక్రమంలో పాల్గొన్నారు

# వీరవరం-భూపాలపట్నం రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన ఎంపీపీ తోట రవి



**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కోటి 80 లక్షల రూపాయల నిధులతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో కిర్లంపూడి మండలం వీరవరం నుండి భూపాలపట్నం వరకు నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణపు పనులను పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఉమాశంకర్ తో కలిసి కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పరిశించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని ముఖ్యంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు,లింక్ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని,అందులో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎంపీపీ తోట రవి తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు పనులు చేపట్టామని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి భూపాలపట్నం వెళ్లే రోడ్డు ఆద్వానంగా ఉండడంతో ఎమ్మెల్యే నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ఈ రోడ్డు పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.తొందరలో నే రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు.

# వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం డైరెక్టర్ గా సలాది



**ఆలమూరు, డిసెంబర్ 9(అఖండ భూమి న్యూస్):** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం డైరెక్టర్ గా ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామస్థుడు, మండల టిడిపి ప్రధానకార్యదర్శి సలాది నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యనందరావుకు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు ధైర్యంతో ముందడుగు వేయాలి' - మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు





**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** జీవితమనే పరీక్షను జయించటమే విద్యార్థులకు అసలైన సవాల్ కావాలని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల కోసం జీవితాల్ని పణంగా పెట్టొద్దని ఆయన పిలుపునిచ్చారు. గండేపల్లి మండలం మల్లేపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాలలో భోజనాలు తయారు చేసే తీరును ఆయన పరిశీలించి నాణ్యమైన నిత్యవసర వస్తువులు వంటలకు ఉపయోగిస్తున్నారో లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందర్నీ స్వయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పనిచేస్తున్నారని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ వద్ద ఎడ్యుకేషనల్ హబ్ తీసుకువచ్చేందుకు ఆయన కృషి చేస్తున్నారని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా స్కూల్స్ కు అవసరమైన మౌలిక కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పిల్లలందరూ చదువుకునేందుకు తల్లికి వందనం చదువుకునే ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు అందిస్తున్నారని మోహన రావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలగ రెడ్డి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, త్రిమూర్తులు కాటేపల్లి భద్రం, బాబులు, నూకరాజు, దుర్గారావు, రాంబాబు, కోటేశ్వరరావు, చింతపల్లి భద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి...

జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి కేజీబీవీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మానసిక సమస్యలపై, మాదక ద్రవాల నియంత్రణపై గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించినట్లు స్పెషల్ ఆఫీసర్ హరిప్రియ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యం సమస్యలు, చికిత్స విధానాల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని వివరించారు. విద్యార్థులకు టీనేజ్ వయస్సులో వచ్చే అవరోధాలను కూలంకుశంగా వివరించారు. అధిగమించడానికి మెళుకువలు వివరించారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు తమ చదువును కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల్లో ఫెయిలయ్యామని , తక్కువ మార్కులు వచ్చాయని డిప్రెషన్ బారిన పడి ఒంటరితనానికి లోనై ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు లోనవ్వద్దని తెలిపారు. మానసిక సమస్యలను ఎదుర్కోలేక చాలామంది యువత ముఖ్యంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు, మత్తుపదార్థాలకు, మొబైల్ వినియోగానికి, నిద్రలేమికి గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు గానీ, వారి కుటుంబ సభ్యులకు గానీ మానసిక సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో మానసిక వైద్యులను సంప్రదించాలని లేనియెడల టెలి మానస్ ఉచిత టోల్ ఫ్రీ 14416 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్, సూపర్ వైజర్ గంగమణి, ఆరోగ్య కార్యకర్త శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు మండలంలో ఇద్దరు సర్పంచులు ఏకగ్రీవం

-ప్రకటించిన ఎన్నికల అధికారులు..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూరు మండలం దేగాం గ్రామ సర్పంచ్ గా ఇట్టేడి లింగారెడ్డి - మిర్ధపల్లీ సర్పంచ్ యాల్ల సాయి రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేగంలో ఏడుగురు నామినేషన్లు వేయగా మంగళవారం ఆరుగురు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో ఇట్టెడి లింగ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మిర్ధపల్లీ గ్రామంలో సర్పంచ్ పదవికి యాల్ల సాయి రెడ్డి ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# దేగాం సర్పంచ్ గా ఇట్టేడి లింగారెడ్డి (ఏకగ్రీవం)

-ఆరుగురు నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవడంతో..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూర్ మండలంలోని దేగాం గ్రామ సర్పంచ్ గా ఇట్టెడి లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేగా గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానంగా కేటాయించారు. గ్రామం నుండి ఏడుగురు సర్పంచ్ పదవికి నామినేషన్లు వేశారు. దేగాం యాద గౌడ్, బండారి యాదగిరి, మినీ శ్రీకాంత్, గుండ లలిత, బండమీది యాద గౌడ్, సువర్ణ దశ గౌడ్ లు మంగళవారం నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, వసతుల కల్పన, రైతుల కోసం కల్లాల ఏర్పాటుకు, గ్రామస్తులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని, గ్రామస్తులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# వాలీబాల్ టోర్నమెంట్కు ఎంపికైన విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ టోర్నమెంట్కు ఎంపికైన తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కామారెడ్డి విద్యార్థి మలోత్ రవీందర్ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీనివాస స్వామి, ఫిజికల్ డైరెక్టర్ అనిల్ ఇతర అధ్యాపక సభ్యులు అభినందనలు తేలిపారు. ఇలాగే ముందుకు వెల్లలని, ఉన్నత శిఖరాలను చెరుకోవలని అకాంక్షించారు.




# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనది.......జనరల్ అబ్జర్వర్ కార్తీక్ రెడ్డి





**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం కలెక్టెట్ లోని గ్రీవెన్స్ హాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించ గల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, పిమ్మట పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకుఅనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల సాధారణ అబ్జర్వర్ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని, మైక్రో అబ్జర్వర్స్ నిబద్ధతతో అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు.అన్ని అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శిక్షణ తరగతుల్లో జడ్పీ సీఈవో ఇన్చార్జి డిపిఓ జానకి రెడ్డి,శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ , మాస్టర్ ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, పాల్గొన్నారు.

# ఫ్రీ అండ్ ఫైర్ ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా ప్రత్యేక భారీ బందోబస్తు ఏర్పాట్లు




శాంతి భద్రతలకే ప్రాధాన్యంబి ప్రజలు%-%అభ్యర్థులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి"

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలింగ్కు 44 గంటల ముందు నుండి సైలెంట్ పిరియడ్ అమలు

ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాలవద్ద 163 %దీచీూ% (144 సెక్షన్) అమలు.

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేదుకు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ పోలీస్ శాఖ అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. మొత్తం జిల్లాలో (2) అంతర్రాష్ట్ర చెక్పోస్టులు, (3) అంతర్ జిల్లా చెక్పోస్టులు, 25 %ఖీూ, 5 ూూ% బృందాల ద్వారా నిరంతర వాహన తనిఖీలు జరుగుతున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ తో పాటుగా అదనంగా 1%ర% ఫేస్ లో 54 రూట్ మొబైల్స్, (10) స్ట్రైకింగ్ ఫోర్స్, (03) స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , 2%అం% ఫేస్ లో (36) రూట్ మొబైల్స్, 7 స్ట్రైకింగ్ ఫోర్స్, (03) స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు 3%తీ౦% ఫేస్ లో (37) రూట్ మొబైల్స్, (08) స్ట్రైకింగ్ ఫోర్స్, (03) స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ల ద్వారా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయబడింది. మొత్తం జిల్లాలో 33 క్రిటికల్, 33 సెన్సిటివ్ కేంద్రాలు ఉండగా ప్రత్యేక బందోబస్త్ చర్యలు తీసుకోబడుతున్నవి. మద్యం మరియు ప్రలోభాల పై ప్రత్యేక దృష్టితో 50 కేసుల మద్యం (536.77 లీటర్లు), చట్టవిరుద్ధ బహుమతులుగా గుర్తించిన 41 ఇత్తడి బిందెలు స్వాధీనం చేయబడ్డాయి. ఇప్పటి వరకు 100 బైండ్ఓవర్ కేసుల్లో 195 మందిపై సత్ప్రవర్తన కోరుతూ చర్యలు తీసుకోబడినవి. డ్రై డే సందర్భంగా 1%ర% ఫేస్ నకు 09-12-2025 రోజున సాయంత్రం 5:00 గంటల నుండి 11-12-2025 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు, 2%అం% ఫేస్ నకు 12-12-2025 రోజున సాయంత్రం 5:00 గంటలకు నుండి 14 -12-2025 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు మరియు 3%తీ౦% ఫేస్ నకు 15-12-2025 రోజున సాయంత్రం 5:00 గంటల నుండి 17-12-2025 ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు జిల్లాలో మద్యం విక్రయం, రవాణా, సరఫరా పూర్తిగా నిషేధించబడింది. పోలింగ్ బూత్లలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇంకు వంటి వస్తువులు తీసుకెళ్లరాదు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయకుండా ఉండేందుకు 163 %దీచీూ (రావఖ్ఱశీ% 144) అమల్లో ఉంది, నలుగురికి మించి గుంపులుగా ఉండడం నిషేధించబడింది. రాత్రివేళ గుంపులుగా తిరగడం, మద్యం సేవించి గొడవలకు దిగడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం, డబ్బు లేదా బహుమతులతో ప్రలోభ పెట్టడం అనేది తీవ్ర నేరాలుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, అసత్య వార్తలు, వదంతులు వ్యాప్తి చేసే వారి పై ప్రత్యేక నిఘా పెట్టబడింది. సోషల్ మీడియా దుర్వినియోగం ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగితే, సంబంధిత వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలు లేదా భయభ్రాంతులకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల సమయంలో ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలు అప్రమత్తంగా ఉంటారని తెలిపారు.

# వందేమాతరం గేయ లక్ష్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలి

లోక్సభలో భువనగిరి ఎంపీ చామల....



**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** వందేమాతరం జాతీయ గేయం పై మంగళవారం నాడు లోక్సభలో జరిగిన చర్చలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలుగులో మాట్లాడుతూ వందేమాతరం గేయం బకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయ లక్ష్యాలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. లోక్సభలో కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీల నాయకులను తిట్టడానికి శీతాకాల సమావేశాలను అధికార బిజెపి పార్టీ ఏర్పాటు చేసినట్లుగా ఉందని ఆరోపించారు. వందేమాతరం గేయాన్ని రవీంద్రనాథ్ ఠాకూర్ 1896లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సెషన్స్ లో పాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 197లో బికాజీ, జర్మనీలో జాతీయ జెండాపై వందేమాతరం రాసి బెర్లిన్ లో ఎగురవేశాలని చెప్పారు. కాంగ్రెస్ వందేమాతరం పూర్తిని నిరంతరం ప్రజల్లోకి తీసుకు వెళ్తుందని అన్నారు. రవీంద్రనాథ్ ఠాకూర్ చేత వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ పార్టీ పాడించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 1937 సంవత్సరాన్ని తీసుకొని దేశ ప్రజల ముందు జవహర్లాల్ నెహ్రూను, కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టించే విధంగా బిజెపి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. వందేమాతరాన్ని భవిష్యత్తు తరాలకు తీసుకువెళ్లాలని ఉద్దేశం బిజెపికి లేదు అని ఆరోపించారు. జవహర్లాల్ నెహ్రూ వల్లనే వందేమాతరంలోని కొన్ని పదాలు తీసివేసినట్లుగా బిజెపి దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, ఆచార్య నరేంద్ర దేవ్ కమిటీ భారత దేశ ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొన్ని పదాలను మార్చాలని రవీంద్రనాథ్ ఠాకూర్ కు సూచించారని తెలిపారు. వందేమాతరం పై దేశ ప్రజలకు వాస్తవాలు తెలిసేందుకు ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలు దోహదపడి, బిజెపి అసత్యాలను ప్రజల్లోకి తీసుకువెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. డాలర్ తో రూపాయి విలువ పడిపోయి, ఇండిగో విమానాల సంస్థ వలన ప్రయాణికులు ఏర్ పోర్టులో పడిగాపులు కాస్తున్నారని వివరించారు. ఢిల్లీలో వాయి కాలుష్యం అతి తీవ్రస్థాయిలో ఉండి, వృద్ధులు, ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చిన్నపిల్లలు పాఠశాలలకు సైతం వెళ్లాలని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 1947 కంటే ముందు జరిగిన అంశాల గురించి, వికసిత భారత్ 2047 గురించి పాలకులు మాట్లాడుతున్నారు తప్ప ప్రజా సమస్యలు, దేశంలో ఉన్న పరిస్థితులపై దేశ అత్యున్నతమైన పార్లమెంటులో చర్చ జరగాక పోవడం దురదృష్టకరమని అన్నారు. ఏవియేషన్ మినిస్టర్ దేశ ప్రజలకు ఈ విషయంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డాలర్ విలువ ఎందుకు పెరిగిందో చెప్పాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పై కేంద్రం ప్రజలకు బహిరంగ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 15 రోజుల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపై చర్చ జరగడంలేదని ఆరోపించారు. నెహ్రూ చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నెహ్రూ చరిత్రను చెరిపివేయడం బిజెపి తరం కాదని అన్నారు. నెహ్రూ ఈ దేశ మొదటి ప్రధానిగా పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చి, ఐఐటి, ఐఐఎం, ఉక్కు పరిశ్రమలు, బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్, ఎల్ఐసి లాంటి సంస్థలను నెహ్రూ ప్రభుత్వ హయాంలో నెలకొల్పిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రైతుల కోసం బక్రానంగల్, నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టులను కట్టిన నెహ్రూ చరిత్రను చెరిపి వేయగలరా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వికసిత భారతలో అన్ని రాష్ట్రాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 రైజింగ్ లో భాగంగా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. త్రీ ట్రిలియన్ ఎకనామికి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ కు మాత్రమే నిధులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 18 వ లోక్ సభలో ఇతర పార్టీలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఆయా పార్టీలను మజ్జిగ చేసుకోవడానికి ఆ రాష్ట్రాలకు నిధులు ఇవ్వడంతో పాటు అన్ని రాష్ట్రాలకు నిధులు కేటాయించి, ప్రాజెక్టులు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కలిసి ట్రిబుల్ ఆర్, మెట్రో రెండవ దశ, మూసి పునర్జీవం పై చర్చించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. వికసిత భారత్ తో పాటు తెలంగాణ రైసింగ్ను కలిపి ముందుకు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.....

# కురుమ సంఘం ఎటు వెళుతుంది....

కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గురునాథ్....



**హైదరాబాద్ డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ నిధులతో 24 వేల ఎస్ఎఫ్టి విస్తీర్ణంలో నిర్మించిన దొడ్డి కొమరయ్య భవనం (కురుమ ఆత్మగౌరవ భవనం), ఐదు ఎకరాల స్థలాన్ని ఇంకా వినియోగంలోకి తీసుకురాకపోవడం అత్యంత బాధాకరమని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గురునాథ్ అన్నారు. మంగళవారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ కురుమ కులం అభివృద్ధి, భవిష్యత్తు కోసం కట్టిన ఈ మహాత్భవనం వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో కురుమలు అన్ని విధాలుగా అవస్థలు పడుతున్నారని చెప్పారు. కురుమ సంఘం లో కొందరు స్వార్ధపరులు, అజ్ఞాన పరులు, అధికార దుర్యోగం చేసే నాయకుల చేతిలో నేడు ములుగుతోందని ఆరోపించారు. వారి అసమర్థ, స్వప్రయోజనం కోసం, నీచ రాజకీయలతో కురుమ సంఘ భవనానికి తాళం వేశారని అన్నారు. వారిది సేవకాదు, మన జాతిపై చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. కురుమ జాతి నాయకులు, ప్రపంచ మేధావి ప్రొఫెసర్ కంచ ఐలయ్య కురుమ ప్రస్తుత తరుణంలో ముందుకు వచ్చి, కురుమజాతి అభివృద్ధి కోసం, దారి చూపాలని కోరారు. ప్రస్తుతం కురుమ సంఘం కొంతమంది నాయకుల చేతిలో మాత్రమే ఉందని అన్నారు. వారి నుండి కురుమ జాతిని రక్షించి, భవిష్యత్తు తరాలకు దారి చూపించాలని అన్నారు. కురుమ కుల భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చైతన్యవంతమై, కురుమ భవనాన్ని తీర్చే విధంగా నాయకుల పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు....

# మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** దేశంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదకరస్థాయిలో అడుగంటి పోయింది. ఇది కేవలం ఎన్నిక వ్యవస్థను చేరబట్టడానికి మాత్రమే పరిమితం కాలేదు. అన్ని వ్యవస్థల్లో ప్రజాస్వామిక హక్కులను కాల రాసింది. సమాజం అంచున జీవిస్తున్న వారిని మరింత మూలలకు నెట్టివేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు. రాజ్యాంగ సంస్థలను సంఘీయులు ఆక్రమించుకొని, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. రాజ్యాంగాన్ని డొల్లగా మార్చేసి, తమ అన్యాయుల కోసం పాలన కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరుస్తూ, తమ చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. విద్వేషపూరిత హిందుత్వ భావాజాలంతో సమాజంలో హింసను, అణచివేతను ప్రేరేపిస్తూ, తమ ప్రభుత్వ తప్పిదాలను ప్రజలు గుర్తించకుండా తమదైన శైలిలో కుట్రలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వం అయినా కార్మికుల, కష్టజీవుల అవసరాలను, ఆకాంక్షలను నెరవేర్చడం బాధ్యతగా తీసుకోవాలి. సామాజికంగా అణచివేతకు గురవుతున్న వారికి అండగా నిలవాలి. కానీ బిజెపి ప్రభుత్వ పాలనలో దేశంలో ఆర్థిక, అసమానతలు తీవ్రతరం అయ్యాయి. కష్ట జీవులు, పేదలు మరింతగా విస్మరణకు గురవుతున్నారు. అతికొద్ది మంది కార్పొరేట్ సంస్థల అధిపతులు శతాధిక కోటీశ్వరులై అధికారాన్ని దేశ ప్రజలపై పరోక్షంగా చెలాయిస్తున్నారు. ఇదంతా ఎలా జరిగింది, ఎందుకు జరిగింది వంటి కీలక ప్రశ్నాలకు సమాధానాలను మనమే వెతుక్కోవాలి. ఆర్ఎస్ఎస్ నుండి ప్రేరణ పొందిన బిజెపి వెనుక నుండి నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ సైదాంతిక భావజాలంలో వేళ్ళునుకుని ఉంది. ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు అనేకమంది, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు అందరూ ఆర్ఎస్ఎస్ ప్రచారకులు, సభ్యులే. వీళ్ళందరిలోనూ ఆర్ఎస్ఎస్ భావజాలం నిండి ఉన్నది. ప్రత్యక్షంగాను, పరోక్షంగాను వీళ్లంతా ఆ భావజాలాన్ని అనేక సందర్భాలలో ఆచరణలో పెడుతున్నారని మనందరికీ తెలిసిందే. వాస్తవానికి ప్రజలు ఈ భావాజాలానికి ఓటు వేసి అధికారం కట్టబెట్టలేదు, కానీ మన దేశ గతిని ఈ భావాజాలమే నిర్దేశిస్తున్నది. 1925లో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిన కాలం నాటి నుండి యూరప్ లో వెల్లువెత్తిన పాసిస్తూ భావజాలాన్ని స్ఫూర్తిగా ఎంచుకున్నది ఆర్ఎస్ఎస్. ఈ ప్రభావానికి మూల కారకుడు బిఎస్ ముంజి 1931 మార్చి నెలలో ముంజి ఇటలీ నియంత ముస్సోలినీని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. రూమ్ లో నేషనల్ ఫాసిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ సంస్థల పనితీరును మూంజీ దగ్గర నుండి పరిశీలించారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేబి హెగ్డే వారుకు మూన్ జి అత్యంత సన్నిహితుడు, ఒక మార్గదర్శి. ఇటలీ ఆశిస్తూ బయలుల్ల సంస్థ ద్వారా యువతరాన్ని పోగేసి వారికి సైనిక శిక్షణ ఇవ్వడం, యూనిఫారం నిర్దేశించడం వంటి అంశాలతో మూంజీ ప్రభావితం అయ్యారు. ఇవన్నీ మూజి తన డైరీలో రాసుకున్నారు. ఆ డైరీ ప్రతులు నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీలో నేటికీ ప్రదర్శనకు ముంచబడ్డాయి. ఇటీవల ఈ మ్యూజియానికి ఉన్న నెహ్రూ పేరును తొలగించి ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా మార్చింది మోడీ ప్రభుత్వం. పాసిస్తూ భావం ప్రజలను ఐక్యం చేస్తుంది, హిందూ ఇండియాలో కూడా హిందువులను



సైనికరించడానికి ఇలాంటి సంస్థ అవసరం అని గుర్తించి డాక్టర్ హేడ్గే వారు నాయకత్వంలో నాగపూర్ లో స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ ఇలాంటి కోవకు చెందినదే అని ముంజి రాశాడని ఇటలీ పరిశోధకులు మారియా కసలారి వెల్లడించారు. పాసిజం లక్షణాలలో ఒకటైన యువత సైనికరించడం అన్న భావనకు మూంచి వాహకంగా మారారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎమ్మెస్ గోవల్కర్ అయితే నాజీజం పట్ల అమితాశక్తి ప్రదర్శించారు. మనం, మన జాతీయత అన్న సిద్ధాంత గ్రంథంలో హిట్లర్ యూదులను లక్ష్యంగా చేసుకోవడానికి ఘనకార్యంగా కొనియాడారు. జర్మన్ జాతి ఔన్నత్యం ఇవాళ చర్చనీ అంశంగా మారింది. జాతి స్వచ్ఛతను, సాంస్కృతిని కాపాడుకోవడం కోసం దేశం నుండి పరాయి జాతీయులను, యూదులను రక్షణ చేయడం ప్రపంచాన్ని కుదిపివేసింది. జాతి గౌరవానికి మించినది వేరేది లేదు అని అక్కడ చాటి చెప్పారు. అన్యజాతీయులు, అన్య సంస్కృతులు కలిసి ప్రధాన స్రవంతిలో మూలల కంట మిళితం కావడం ఎలా సాధ్యమో జర్మనీ మనకు రుజువు చేసింది. హిందుస్థాన్ కూడా ఈ పాఠం నేర్చి లబ్ధి పొందాలి అని గోల్వాల్కర్ సిద్ధాంతికరించారు. గోల్వాల్కర్ రాసిన పుస్తకం 1939లో ప్రచురించబడింది. 1938 నవంబర్ నాటిక జర్మనీలో యూత్ ల మీద జాతి హత్యాకాండ మొదలయ్యింది, వందలాది మంది యూదులు హత్య గావించబడ్డారు. 1400 యూదు ప్రార్థన మందిరాలు (సినగోగులు), 75 దుకాణాలను నాజీ మెరుపు దళాలు జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ దేశాలలో ధ్వంసం చేశాయి. యూదుల మీద నాజీ ముక్కలు చేసిన ఈ హీనమైన దాడులను జాతి ఔన్నత్యం కోసం తపించుకోబోతున్న భారతదేశంలోని హిందువులు కూడా ఒక ఉదాహరణగా పరిగణించాలని గోల్వాల్కర్ అభిప్రాయపడ్డారు. పాసింజంలో మరో ప్రధాన అంశమైన జాత్యహంకార ధోరణిని అందిపుచ్చుకొని, హైందవతర మతాల పట్ల విద్వేషాన్ని వెళ్ళగక్కారు. గోల్వాల్కర్ సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ అవాహన చేసుకున్నది. అన్య మతస్తుల పట్ల ఉన్న ఈ విద్వేష వైఖరినే రాజకీయ వ్యవస్థలో కూడా చూపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని, వారిని వేదించడానికి ఉద్దేశించిన చట్టాలను రూపొందించడంతోపాటు పోలీసు, తదితర వ్యవస్థలను వారి మీదకు ఉసిగొల్పుతున్నది. జాతి ఔన్నత్యం, సైనికత్వం, మైనార్టీలపై హింసాత్మక దాడులు, మతతత్వ హిందూ రాజ్యస్థాపన, ఇవన్నీ మన దేశ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య స్ఫూర్తికి తీరని విఘాతం కలిగిస్తున్నాయి. మన రాజ్యాంగం పట్ల ఆర్ఎస్ఎస్ తన వ్యతిరేకతను చారిత్రకంగా బాహాటంగానే చెబుతున్నది. 1949లో రాజ్యాంగ అసెంబ్లీ మన దేశ రాజ్యాంగాన్ని ఆమోదించిన నాటి నుండి ఆర్ఎస్ఎస్ దానిని కించపరుస్తూ ప్రచారం కొనసాగిస్తూనే ఉన్నది. మన రాజ్యాంగంలో ప్రాచీన భారతదేశంలో ఏనాడో రూపొందించుకున్న రాజ్యాంగ ప్రస్తావనే లేదు, స్పార్థకు చెందిన వైకుర్గస్, పర్షియా కు చెందిన సోలోన్ల కన్న ముందుగానే మన భారత దేశంలో మనవు ధర్మాన్ని రూపొందించారు. ఈరోజుకి మన ధర్మశాస్త్రంలోని సూత్రాలను ప్రపంచవ్యాప్తంగా ఎంతో భావోద్వేగంతో కొనియాడుతున్నారు. మన ధర్మ సూత్రాలు పట్ల విధేయతను పాటిస్తూ ఆచరిస్తున్నారు. కానీ మన రాజ్యాంగ పండితులకు అంతరి ధర్మ శాస్త్రం గురించి మీ సమెత్తు పట్టింపు కూడా లేకపోయింది. 1949 నవంబర్ 30న ఆర్గనైజర్ (ఆర్ఎస్ఎస్ అధికార పత్రిక) సంపాదకీయం విమర్శించింది. మన రాజ్యాంగం వివిధ పశ్చిమ దేశాల రాజ్యాంగాల నుండి వేర్వేరు అంశాలను ఎత్తి రాసుకున్న కంగాలి రాజ్యాంగం, ఇది పక్కా విజాతీయ రాజ్యాంగంలో ఇందులో ఒక్క అంశం కూడా మన సొంతం లేదు అని చెప్పుకోవడానికి, మన జాతీయ లక్ష్యం ఏమిటి, జీవితంలో కీలక అంశం ఏమిటి, అని ఎక్కడైనా ఒక్క ముక్కైనా ప్రస్తావించారా అని గోల్వాకర్ తన బంచ్ ఆఫ్ థాట్స్ (పాంచ జన్యం) పుస్తకంలో ఘాటుగా విమర్శించారు. మన రాజ్యాంగానికి మనస్మృతి ఆధారంగా ఉండి ఉండాల్సిందని గోల్వాల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మనస్మృతిలో ఎన్ని అవమానవీయ అంశాలు ఉన్నాయో అందరికీ తెలుసు. చతుర్వర్ణ వ్యవస్థను కీర్తిస్తూ శూద్రులను, మహిళలను అణగదొక్కే దుర్మార్గమైన వ్యవస్థకు ప్రతిరూపం మనుధర్మశాస్త్రం. పిడకల వంటి మనుధర్మ శాస్త్ర సూత్రాలను ఆదరించడం అంటే మన రాజ్యాంగంలో పొందుపరచుకున్న ప్రజాస్వామ్యానికి నిలువునా ఉప్పు పాత్ర వేయడమే. అధికారాలు, నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన సమతూకంగా పంపిణీ చేసిన మన రాజ్యాంగ సమాఖ్య వ్యవస్థ వట్టి బోగస్, పనికిమాలినది అని గోవా అల్కర్ అనేక సందర్భాలలో రాసుకొచ్చారు. కేంద్రీకృత ప్రభుత్వం, ఏకీకృత పరిపాలన ఉండాల్సిందేనని ఆయన నొక్కి వక్కాణించారు. రాజ్యాంగానికి తగు సవర్ణ చేసి, ధైర్యంగా కేంద్రీకృత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గం అని ప్రస్తావించారు. ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే ప్రభుత్వం, ఒకే శాసన అధికారం మన లక్ష్యం కావాలి. పరిపాలన సౌలభ్యం కోసం దేశాన్ని వివిధ జోన్లుగా రూపొందించాలి అని అనేవారు. కార్యనిర్వాహక అధికారాలను కేంద్రీకరించవచ్చు కానీ శాసన అధికార మాత్రం కేంద్రీకృతంలో ఉండాలి అని చెప్పేవారు. ప్రజాస్వామ్య ఆకాంక్షలు నెరవేర్చడానికి అనేక ప్రాదేశికాలు, ప్రాదేశిక సభ్యత్వాలు అవసరం అని కొంతమంది వాదిస్తున్నారు. ఇన్ని శాసన వ్యవస్థలు ఉండడానికి, ప్రజాస్వామ్యానికి ఉన్న సంబంధం ఏమిటో నేను అర్థం చేసుకోలేకపోతున్నా. దేశం యావత్తు ప్రజాస్వామిక ఆకాంక్షలను కేంద్రీకృత శాసన వ్యవస్థ మాత్రమే నెరవేర్చగలదు అని గోల్వాల్కర్ తన బంచ్ ఆఫ్ థాట్స్ పుస్తకంలో ప్రకటించారు. ప్రస్తుతం ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని రక్షించి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ ప్రజలు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది....

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం

**సూర్యాపేట, డిసెంబర్ 09,(అఖండ బూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ,ఐఏఎస్ అధికారి రవి నాయక్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదినికి తెలిపారు. మంగళవారం రాష్ట్రా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మొదటి విడతన ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు తాను నామినేషన్ కేంద్రాలను, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించానని ,ఎన్నికల సందర్భంగా అవసరమైన సమావేశాల నిర్వహణ, ప్రవర్తన నియమావళి అమలు, రూట్స్ అన్నింటిని పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడతన సూర్యాపేట జిల్లాలో 8 మండలాలలో, 152 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదని, ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలను పర్యవేక్షించడం జరిగిందని, పోలింగ్ సిబ్బందిని నియమించి ఉత్తర్వులు జారీ చేశామని, ఈనెల 10 న మరోసారి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేస్తామని ,పోలింగ్ సిబ్బందికి అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని, రూటు అధికారులు, జోనల్ అధికార్లకు శిక్షణ ఇవ్వడమే కాకుండా,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మైక్రో అబ్జర్వర్లకు సైతం శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ రోజున రిపోర్టులు పంపించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బృందాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ తర్వాత కౌంటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, ఉపసర్పంచ్ ఎన్నికలకు సైతం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షించుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు,వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై సమీక్షిం చారు .ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్ లో ఉంచాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, జెడ్పి సీఈవో వి.వి. అప్పారావు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్









తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలి.

**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** డిఆర్ఓ కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించిన జిల్లా అధికారులు సిబ్బంది రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహణ. మెదక్ జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ అవతరణ ఉత్సవం పురస్కరించుకొని రోడ్లు భవనాల శాఖ ఘనంగా ఏర్పాటు చేసింది. ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు లి10 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 16 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ, తెలంగాణ తల్లి యొక్క గొప్పదనాన్ని సుదీర్ఘంగా వివరించారు. అదనపు ఎస్పీ మహేందర్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామం అన్నారు. .కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం, ఏర్పాటు చేయడంతో వివిధ పనులపై అక్కడికి వెళ్లే ప్రజలను ఆకట్టుకుంటుంది. అని చెప్పారు.అంతకుముందు జయ జయహే తెలంగాణ గీతాన్ని జిల్లా అధికారులు సిబ్బంది ఆలపించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వేణు, డి.ఈ టెక్నికల్ కరుణ, ఏ డబ్ల్యు. ఈ అరుణ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పరిపాలన అధికారి యూనస్, వివిధ శాఖల అధికారులు, , కలెక్టరేట్ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్.







**పటాన్చెరు మండల్ ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డుపై నివసిస్తూ, బిక్షాటన ద్వారా జీవనం సాగిస్తున్న సుమారు 50 ఏళ్ల వృద్ధురాలు ఎల్లమ్మ (మహబూబ్‌నగర్ జిల్లా) రోడ్డుపై పడి ఉన్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల విచారణలో ఎల్లమ్మ చనిపోయినట్లు నిర్ధారించారు. ఆమెకు సంబంధించి వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, వారు ఎండీర్ ఫౌండేషన్‌కు సమాచారం అందజేశారు. అనాథల శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ సామాజిక సేవలో ముందుండే ఎండీర్ ఫౌండేషన్ మానవతా దృక్పథంతో ఎల్లమ్మను తమ కుటుంబ సభ్యురాలిగా భావించి, ఆమెకు గౌరవప్రదంగా అంత్యక్రియలను నిర్వహించారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి కేజీబీవీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మానసిక సమస్యలపై, మాదక ద్రవాల నియంత్రణపై గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించినట్లు స్పెషల్ ఆఫీసర్ హరిప్రియ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యం సమస్యలు, చికిత్స విధానాల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని వివరించారు. విద్యార్థులకు టీనేజ్ వయస్సులో వచ్చే అవరోధాలను కూలంకుశంగా వివరించారు. అధిగమించడానికి మెళుకువలు వివరించారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు తమ చదువును కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల్లో ఫెయిలయ్యామని , తక్కువ మార్కులు వచ్చాయని డిప్రెషన్ బారిన పడి ఒంటరితనానికి లోనై ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు లోనవ్వద్దని తెలిపారు. మానసిక సమస్యలను ఎదుర్కోలేక చాలామంది యువత ముఖ్యంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు, మత్తుపదార్థాలకు, మొబైల్ వినియోగానికి, నిద్రలేమికి గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు గానీ, వారి కుటుంబ సభ్యులకు గానీ మానసిక సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో మానసిక వైద్యులను సంప్రదించాలని లేనియెడల టెలి మానస్ ఉచిత టోల్ ఫ్రీ 14416 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్, సూపర్ వైజర్ గంగమణి, ఆరోగ్య కార్యకర్త శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ మాదురి





**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అడిషనల్ కలెక్టర్ మాధురి ( రెవెన్యూ )ఆవిష్కరించారు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్ఓ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ్ దివాస్ సందర్భంగా పండ్ల పంపిణీ

-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో..

-పూజ నరేందర్ ఆధ్వర్యంలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్ రెడ్డి గారి సూచనల మేరకు విజయ్ దివాస్ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూజ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ మొదటి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసి తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేయడంతో డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాలిక్ బాబా, మాజీ కోఆప్షన్ సభ్యుడు అజీమ్, మైనారిటీ నాయకులు లతీఫ్, అహ్మద్, సత్తార్ తదితరులు ఉన్నారు.

## మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పోలింగ్ రోజు స్థానిక సెలవు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో మూడు విడత లుగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా... ఆయా మండలాల్లో... పోలింగ్ రోజు స్థానిక సెలవులు ఇవ్వనున్నట్లు లిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతుం దగా.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా మండలాలలో స్థానికంగా సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆరూరు మిత్రపక్షం సర్పంచ్ అభ్యర్థికి ప్రచారం హోరెత్తించిన సిఎన్ రెడ్డి



**వలిగొండ డిసెంబర్ 9.( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బలపరిచిన మిత్రపక్ష పార్టీ రాష్ట్ర నాయకులు ఇంటింటి ప్రచారాన్ని హోరెత్తించిన సీఎం రెడ్డి, ఆయన మాట్లాడుతూ గ్రామములో అఖిలపక్ష సర్పంచ్ అభ్యర్థిగా పోలేపాక సురేందర్ ని గెలిపించాలని ఆరూరు భవిష్యత్ ప్రణాళిక రూపొందించి.అభివృద్ధి దిశగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు తుమ్మల మధు,తుమ్మల శ్రీనివాస్, తుమ్మల మురళి, మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ మచ్చ గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ ఆవుల స్వామి, ఆవుల అంజయ్య, మద్రి అశోక్, నను బాల నవీన్, జినుకల అశోక్,జినుకల రమేష్,కళ్లెం ఉదయ్, నిమ్మల రవి నిర్మల గుట్ట. నాయకులు. మహిళలు యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రచారం నిర్వహించారు...

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలి.....జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్




**అందోల్ మండల్ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పి. ప్రావీణ్య సూచించారు. మంగళవారం జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, శుభ్రతను, విద్యార్థుల హాజరును, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కలెక్టర్ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా, బోధన విధానం ఎలా ఉంది, పాఠాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదువులో ముందుండాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలిని మొత్తం విద్యార్థుల సంఖ్య, రోజువారీ హాజరు, బోధన , తరగతుల నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థుల పూర్తి హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ,సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తిచేసి, రివిజన్ క్లాసులను నిర్వహించాలన్నారు. విద్యార్థులను పరీక్షలకు అన్ని విధాల సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, తహసిల్దార్ మధుకర్ రెడ్డి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సుధ ,తదితరులు పాల్గొన్నారు.

# కంసా పల్లి గ్రామ ప్రజలారా నా నుండి మద్యం డబ్బు బిర్యాని ఆశించకండి సౌజన్య చెన్నయ్య

మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించగలరు






**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు పోటీ చేసేందుకు సౌజన్య చెన్నయ్య మీ ముందుకు వచ్చారు ప్రజాసేవకు లక్ష్యంగా పెట్టుకొని రాజకీయాలకు వచ్చానని తెలిపారు ఎన్నికల ప్రచారంలో ప్రక్రియలో ప్రజలతో మాట్లాడిన సౌజన్య చెన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం డబ్బు బిర్యానీలు ఇతర సౌకర్యాలు నా ద్వారా ఎవరు ఆశించవద్దు. ఎందుకంటే నేను కొనుగోలు ఓట్లకు వ్యతిరేకం మీ సమస్యలను అభివృద్ధి కోసం పరిష్కరించే నేను మీ ముందుకు వస్తున్నాను అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేయడం నా ధ్యేయం అని సృష్టి%శీ% చేశారు ప్రజల సమస్యలు పరిష్కరించడంతో 100% రాజి లేని పోరాటం చేస్తాను చెడు వ్యర్థాలకు బానిసలకు చేసే రాజకీయం నాకు దూరంగా ఉండి అభివృద్ధి చేసేదే నాయకుడు కావాలి ప్రజల మధ్య ప్రజల పక్షాన నిలబడేదే నాయకుడు అలాంటి నాయకుని ఎన్నుకునే బాధ్యత ఓటర్లది అని సౌజన్య చెన్నయ్య అన్నారు తన ప్రచారంలో యువత మహిళలు రైతులతో భేటీ అవుతూ గ్రామస్థాయి సమస్యలను తెలుసుకుంటూ నడుస్తున్నారు ప్రజలకు చెరువు అవుతూ అభివృద్ధి వలన తన అభిప్రాయాలు తెలియజేస్తున్నారు . అలాగే ప్రజలను విజ్ఞప్తి చేస్తూ మీ ఓటును అమ్ముకోవద్దు దయచేసి ప్లీజ్ ఓటు అంటే బాధ్యత మీ ఓటును అమ్మితే భవిష్యత్తు అంధకారంలో నెట్టినట్టే సమాజం పట్ల అవగాహన అభ్యుదయ భావాలు ఉన్న నాయకులు గెలిపించుకోండి అలాగే వాడి నెంబర్లను కూడా గెలిపించుకోండి రెండవ వాడు యాదయ్య మూడవ వాడు మణెమ్మ ఐదవ వాడు వడ్డే రమేష్ ఆరవ వాడు షాబాద్ మమత రాఘవేందర్ ఏడవ వాడు శీను వనడా ఎనిమిదవ వాడు తోట్ల రమేష్ ముదిరాజ్ మరియు కార్యకర్తలు అందరూ నాగరాజ్ ప్రవీణ్ రాము నర్సింలు శీను వెంకటయ్య యాదమ్మ మంగమ్మ రాజేశ్వరి తదితర కార్యకర్తలందరూ బహిరంగ పాల్గొన్నారు

# రామేశ్వరంలో గ్రామ విజయ హనుమంతుకు మద్దతు తెలిపిన గ్రామ ప్రజలారా ఒకసారి ఆలోచించండి

ఫుట్ బాల్ గుర్తుకే మన ఓటు





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** బడుగు బలహీన వర్గాల యువ నాయకురాలి విజయ హనుమంతు కు రామేశ్వరం గ్రామస్తులు భారీ మెజార్టీతో గెలిపించాలని షాద్ నగర్ బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఫరూక్ నగర్ మండలం రామేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ హనుమంతు కు మద్దతుగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. విజయ హనుమంతు ఫుట్ బాల్ గుర్తుకే మన ఓటు ప్రజల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తదితరులు కోరారు. ఈ సందర్భంగా విజయ హనుమంతు కుటుంబ సభ్యులను కలుసుకొని వారితో చర్చించారు. రాజకీయాల్లోకి వచ్చి గ్రామ సేవ కోసం కృషి చేస్తున్న విజయ హనుమంతు గెలుపు ఉద్యమాన్ని గ్రామానికి వారు భరోసా ఇచ్చారు. గ్రామానికి చెందిన కొంతమంది ప్రత్యేకంగా కలుసుకొని విజయ హనుమంతు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినట్లు తెలిపారు...

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించిన బండ్రు...




**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మంగళవారం నాడు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

# డాకుర్ గ్రామంలో విజయ దుందుభి మోగిస్తున్న కాంగ్రెస్




**సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ డాకూర్ గ్రామంలోని విజయ దుందుభి మోగిస్తున్న కాంగ్రెస్ చిన్న పెద్ద అనే భేదం లేకుండా కార్యకర్తలు హస్తం గుర్తుకు మన ఓటు అందోల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్, పార్టీ కార్యకర్తలు చిన్న పెద్ద అనే భేదం లేకుండా ఉంగరం గుర్తుకు మన ఓటు అని కాంగ్రెస్ రథయాత్ర తో విజయ దండు మోగిస్తున్న డాకూర్ గ్రామ కార్యకర్తలు సర్పంచ్ గారి నరేందర్ రెడ్డిని గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజయ దుందుభి మోగిస్తున్నారు గ్రామ పెద్దలు ఉమా మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, సంజీవయ్య తదితరులు రథయాత్రలో.

# ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించిన ఎంపీడీవో బన్సీలాల్




ఎన్నికల యుద్ధం..
అధికారులు సన్నద్ధం..

ఫరూక్ నగర్ మండలంలో 47 పంచాయతీలకు ఎన్నికలు..

15 పోలింగ్ కేంద్రాలలో భారీ 500 మందితో పోలీసు బందోబస్తు..

410 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు








**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సర్పంచ్ ఎన్నికల యుద్ధానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు.. నియోజకవర్గంలో 153 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహకార్యక్రమం సిబ్బందిలకి విధులు కేటాయించే కార్యక్రమం నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సామాగ్రి ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు ఇప్పటికే చేరుకుంది.ఫరూక్ నగర్ మండలాన్నే తీసుకుంటే ఇక్కడ 47 గ్రామపంచాయతీలకు 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 410 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేశారు.ఆయా స్టేషన్లకు సంబంధించి 553 మంది పిఓలు, 553 మంది ఓపివోలు పనిచేస్తున్నారు.ఇక 12 మంది రూట్ ఆఫీసర్లు, నలుగురు జోన్ ఆఫీసర్లు కూడా ఈ మండలానికి కేటాయించబడ్డారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ఆర్వోను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు.410 పోలింగ్ స్టేషన్ల లో అయ్యవారిపల్లి ఏకగ్రీవం కావడంతో ఐదు పోలింగ్ స్టేషన్ లు రద్దు చేయబడ్డాయి. ఇక 12 రూట్లలో 35 బస్సులను విధులను నిర్వహించే సిబ్బంది కోసం ఏర్పాటు చేశారు. బుధవారం సిబ్బందులకు విధులు కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే వారికి అనుమతి పత్రాలు అందజేయడం జరిగిందని ఎంపీడీవో బన్సీలాల్ వెల్లడించారు. పోలీసుల సహకారంతో ఎన్నికలు అన్ని విధాల ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**ఫరూక్ నగర్ మండలంలో 500 మందితో బందోబస్తు**

ఫరుక్ నగర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మొత్తం 15 పోలింగ్ కేంద్రాలు అదేవిధంగా 410 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 500 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఇద్దరు ఏసీపీలు, 6 మంది సీఐలు, 30 మంది ఎస్ఐలు మిగతా సిబ్బంది మొత్తం 500 మందితో భారీ బందోబస్తు ఎన్నికల కోసం ఏర్పాటు చేయనున్నట్లు సిఐ తెలిపారు..

# ప్రశాతం ఓటింగ్ లక్ష్యంగా పనిచేయాలి ,ప్రజలు వంద శాతం ఓటింగ్ లో పాల్గొనాలి

గ్రామాల్లో ప్రశాంతంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో ప్రశాంతంగా స్థానిక ఎన్నిక నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శత శాతం ఓటింగ్ ఎలక్షన్ గా పని చేయాలన్నారు.ప్రజలు వంద శాతం ఓటింగ్ లోపాల్గొనాలన్నారు. జిల్లాలో మొదటి విడత స్థానిక ఎన్నికలలో 160 గ్రామ పంచాయతీలు ఉండగా , 16 గ్రామ పంచాయతీలు సర్పంచలు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 144 గ్రామ పంచాయతీలకు గాను 411 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారన్నారు. 1402 వార్డులకు గాను , 332 ఏకగ్రీవంగా అవ్వగా, పాపన్నపేట మండలంలోని అరికెల గ్రామంలో రెండు వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదని తెలిపారు. 1068 వార్డులకు గాను 2426 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారని తెలియజేశారు. ఆరు మండలాలకు గాను 1292 పోలింగ్ కేంద్రాలు, 14 21 పిఓ లు, 1529 ఓపిఓలు, 155 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు

అల్లాదుర్ మండలంలో
పురుష ఓటర్లు 11,296
మహిళా ఓటర్లు 12,259
మొత్తం..........23,555

హవేలీ ఘనపూర్
పురుష ఓటర్లు 13,987
మహిళా ఓటర్లు 15,876
మొత్తం.......... 29,863

పాపన్నపేట్
పురుష ఓటర్లు 19,986
మహిళా ఓటర్లు 22,416
ఇతరులు..........01
మొత్తం............42,403

రేగోడు
పురుష ఓటర్లు 9,192
మహిళా ఓటర్లు 9,555
మొత్తం.............18,747

శంకరంపేట ( ఏ)
పురుష ఓటర్లు 15,001
మహిళా ఓటర్లు 15,953
ఇతరులు...........01
మొత్తం.........30,955

టేక్మాల్
పురుష ఓటర్లు 13,844
మహిళా ఓటర్లు 14,989
మొత్తం............28,833
మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు.

# మొదటి విడత పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



మొదటి విడత పోలింగ్,కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై వీ.సీ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని




**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, వ్యయ పరిశీలకులు రాకేష్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, నోడల్ అధికారులు జిల్లా నుండి పాల్గొన్నారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 11న జరగనున్న ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ నిర్వహించనున్న మండలాల్లో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ తెలియ జేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. తొలి విడతలో జిల్లాలోని గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట్, సంగారెడ్డి మండలాలలో ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసు కున్నామని తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా ఎంపిక చేసిన మండల పరిషత్ కార్యాలయాలకు పోలింగ్ మెటీరియల్ పంపడం పూర్తయ్యిందని, పోలింగ్ సిబ్బంది బుధవారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సామాగ్రి తీసుకుని నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు బందోబస్తు మధ్య చేరుకునేలా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణ విధులపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పూర్తి అవగాహన కల్పించామని, మూడు విడతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించేలా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని, వెబ్ క్యాస్టింగ్ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని విధాల పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కమిషనర్ కు తెలిపారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి దంపతులు....




**ఆలేరు డిసెంబర్ 9.(అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 9 దీక్ష దివాస్ పురస్కరించుకొనిమంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత గొంగిడి మహేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కొండం ఉపేందర్ రెడ్డి, వార్డు అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గంగరాజు మాధవి రామకృష్ణతో పాటు వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రజలను కలిసి అభ్యర్థించారు.తదనంతరం శారాజిపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కంతి మహేందర్ తో పాటు వార్డు అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కలిసి కోరారు.అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు వ్యతిరేకంగా ఓట్లు వేస్తారని అర్థమై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరిస్తూ, జైలు పాలు చేస్తామని, కోర్టుల చుట్టు తిపిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. బాహుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కవిడే మహేందర్ ను గత వారం రోజులుగా పార్టీ మారాలని ఒత్తిడి చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆయన వెనకాల ఇద్దరు పోలీసులను పెట్టారని చెప్పారు. సర్చ్ వారెంట్ లేకుండా ఇంట్లోకి వెళ్లి మహిళలను పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. అధికార పార్టీ చెప్పినట్లు బీఆర్ఎస్ అభ్యర్థులపై పోలీసులు వ్యవహరిస్తే ఎన్నికల కమిషన్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులతో కలిసి ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు, వారందరిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ ను కోరారు. అధికారంలో ఉన్న అహంకారంతో కాంగ్రెస్ వ్యవహరిస్తుందని అన్నారు. అడ్మినిస్ట్రేషన్ లో ఏ మాత్రం తప్పు జరిగిన బాధ్యత కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ వహించాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారంతో బిఆర్ఎస్ పార్టీకి రెట్టింపు ఉత్సాహం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుంది కాబట్టే అనైతిక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, ఆలేరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, నాయకులు స్వరాభి సంతోష్, కుతాటి అంజన్ కుమార్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు...

# రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 - మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు






**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ తేదీ 11.12.2025 నాడు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఓటర్లు తమ గుర్తింపు కోసం %జూ×జ% కార్డు (ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు.

ఆధార్ కార్డు
పాస్‌పోర్ట్జి
డ్రైవింగ్ లైసెన్స్
పాన్ కార్డు (పాన్ కార్డు)
బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్ (ఫోటోతో)
రేషన్ కార్డు (ఫోటోతో)
పట్టాదారు పాస్‌బుక్
మనరేగా జాబ్ కార్డు
దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో)
పెన్షన్ పత్రాలు, మొదలగునవి.

పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ (మొక్ పోల్) నిర్వహించబడుతుందని తెలిపారు.

పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు.

పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం (లిక్కర్) అమ్మకాలు మరియు పంపిణీ పై నిషేధం అమలులో ఉంటుందన్నారు.

పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని,

ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప-సర్పంచ్ (ఉపసర్పంచ్) ఎన్నిక నిర్వహించబడుతుందన్నారు.

ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించినట్లు తెలిపారు.

ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్ 2 గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆమె సూచించారు.

సిద్దిపేట జిల్లాలో మెదటి దశలో జరుగనున్న 7 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కె హైమావతి ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషనర్ కు తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు హరిత, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ నిశాంతి, అడిషనల్ డీసీపీ కుశాల్కర్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం



**సూర్యాపేట, డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ,ఐఏఎస్ అధికారి రవి నాయక్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదినికి తెలిపారు. మంగళవారం రాష్ట్రా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మొదటి విడతన ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు తాను నామినేషన్ కేంద్రాలను, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించానని ,ఎన్నికల సందర్భంగా అవసరమైన సమావేశాల నిర్వహణ, ప్రవర్తన నియమావళి అమలు, రూట్స్ అన్నింటిని పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడతన సూర్యాపేట జిల్లాలో 8 మండలాలలో, 152 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదని, ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలను పర్యవేక్షించడం జరిగిందని, పోలింగ్ సిబ్బందిని నియమించి ఉత్తర్వులు జారీ చేశామని, ఈనెల 10 న మరోసారి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేస్తామని ,పోలింగ్ సిబ్బందికి అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని, రూటు అధికారులు, జోనల్ అధికార్లకు శిక్షణ ఇవ్వడమే కాకుండా,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మైక్రో అబ్జర్వర్లకు సైతం శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ రోజున రిపోర్టులు పంపించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బృందాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ తర్వాత కౌంటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, ఉపసర్పంచ్ ఎన్నికలకు సైతం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షించుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు,వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై సమీక్షించారు .ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్ లో ఉంచాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, జెడ్పి సీఈవో వి.వి. అప్పారావు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# శ్రీశైల దేవస్థానంలోనందీశ్వరస్వామికి విశేషపూజ










**శ్రీశైలం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానంలోలోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి,విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామ ృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## ఉత్తరకంచిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**ప్రత్తిపాడు, డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమ ృత ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో జోకా అమ ృత పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ విత్తన శుద్ధి చేసుకుని విత్తనం మరియు నేల ద్వారా సంక్రమించే తెగుళ్ళు,పురుగుల నుండి ఏవిధంగా అప్రమత్తం అవ్వాలో రైతులకు వివరించారు.అదే విధంగా గత సీజన్లో పండించిన పంట అవశేషాలను కాల్చి వేయకుండా వాటిని నేలలో కలియ దున్నడం వలన నేలకొంది పోషకాలు గురించి వివరించారు.మరియు కోతలు అనంతరం రైతులు నేలను ఖాళీగా ఉంచకుండా సంవత్సరం పొడువునా పచ్చదనం ఉండాలంటే ఏదో ఒక పంట వేసి ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె మణికంఠ,గ్రామ సర్పంచ్ మంతెన వెంకటరమణ, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర భజన కోలాట పోటీల దరఖాస్తు పత్రాన్ని ఆవిష్కరించిన కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భజన కోలాట పోటీల దరఖాస్తు పత్రాన్ని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల సనాతన ధర్మ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజలతో పాటు ఈ ప్రాంతంలో సనాతన ధర్మ పరిరక్షణకు పని చేస్తున్న ధార్మిక సంస్థలకు కూడా ఉందన్నారు. ఈ పోటీలకు చెక్కభజన హరిభజన కోలాటం ఇతర రకాలైన భజన బ ృందాలు దరఖాస్తు చేసుకోవచ్చని ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ తెలిపారు. మొదటగా మండల స్థాయిలో పోటీలు నిర్వహించి అనంతరం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, పద్మరాజు(నాని), విహెచ్పి జిల్లా ప్రతినిధి మల్లిబాబు, ఎస్ఎస్ఎఫ్ మండల ధర్మ ప్రచారక్ ఎం శ్రీను, ఉపాధ్యాయులు కిరణ్, ఆదివాసి అర్చక సేవా సంఘం గౌరవాధ్యక్షులు లోతా శివయ్య, కొయ్యూరు రామాలయ పూజారి నాగేశ్వరరావు తదితర పలువురు పాల్గొన్నారు.

## ఆశ్రమ వసతి గృహాల్లో మరుగుదొడ్లు బాత్ రూమ్ లు నిర్మాణం కు నిధులు మంజూరు.

ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం లో ఉన్న పలు ఆశ్రమ పాఠశాలలో కొరవడిన బాత్ రూమ్ లతో పాటు మరుగుదోడ్ల కల్పనకు నిధులు మంజూరైనట్టు మండల ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ తెలిపారు. మండల పరిధిలో కొన్నాళ్లుగా పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యవసరమైన మరుగుదోడ్లు, బాత్ రూమ్ లు,మరమ్మత్తులకు గురై ఉన్న పరిస్థితి పై బాత్ రూమ్ లు వినియోగించేందుకు విద్యార్థులు (బాలురు, బాలికలు) తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వీటి నిర్వహణ పై ఉన్నతాధికార్ల ద ృష్టి కి తెలిపి తగిన వివరాలను నివేధించినట్టు ఆయన తెలిపారు. వీటి నిర్వహణ పై ఉన్నతాధికార్లకు ప్రతిపాధించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి చర్యలు తీసుకునీ తగిన నిధులు మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.ఈ మేరకు కొయ్యూరు మండలంలో ఉన్న 16ఆశ్రమ పాఠశాలల్లో 12 వసతి గ ృహాల్లో పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు, బాత్ నిర్మాణానికి ( ఒక్కొక్క బాత్ రూమ్ కి లక్ష రూపాయిలు, ఒక్కొక్క మరుగుదోడ్ల నిర్మాణానికి లక్ష రూపాయిలు చొప్పున )70 బాత్ రూమ్ లు,74 మరుగుదోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్టు ఏటిడబ్లూఓ క్రాంతి కుమార్ తెలిపారు. అలాగే తాగునీటి సౌకర్యం లేని 9 ఆశ్రమ పాఠశాలలో ఒక్కొక్కటి రూ.2.74 లక్షల తో వాటర్ ఆర్ ఓ ప్లాంట్స్ మంజూరైనట్టు ఆయన తెలిపారు. వీటిని త్వరలోనే నిర్మాణాలు చేపట్టేందుకు సంబధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు ఏటిడబ్ల్యూ ఓ తెలిపారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగానిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా దుర్గాంబిక నాట్యవేద నిలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో నర్తనగణపతిం, నమశ్శివాయతే, భో..శంభో, శివతాండవం, శివపంచాక్షరి తదితర గీతాలకు కె. ప్రశాంత్‌కుమార్, మీనాక్షి, క ృష?వరేణ్య తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ,బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజనిలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన బిక్షమయ్య....



**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** వర్షం పడుతుంది విజయ్ దివస్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం సహకారం అందించాలి

ప్రజలను కోరిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....



**ఆత్మకూరు ఎం డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన ఆత్మకూరు ఎం సర్పంచ్ అభ్యర్థి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ను గెలిపించాలని కోరుతూ మంగళవారం నాడు నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన గ్రామపంచాయతీలకు నిధులను కేటాయించక పోవడంతో గ్రామాలు అభివృద్ధిలో వెనకబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలలోని సబ్బండ వర్గాలు అభివృద్ధి చెంది, అన్ని రంగాలలో ముందుకు సాగారని గుర్తు చేశారు. సర్పంచ్లుగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలి



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 11వ తేదీన జిల్లాలోని గజ్వేల్, మర్కుక్, వర్గల్, జగదేవపూర్, ములుగు, దౌలతాబాద్ మరియు రాయపోల్ మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత ఏడు మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కావున ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**ఆలేరు డిసెంబర్ 9. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను సైతం త్రుణప్రాయంగా అర్పించిన గాంధీ కుటుంబానికి చెందిన సోనియా గాంధీ, దేశ ప్రధానిగా ఎన్నిక కావడానికి రెండుసార్లు అవకాశం ఉన్నప్పటికీ ప్రధానమంత్రి పదవిని సైతం వదులుకొని దేశ ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం క్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆఛ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామ ృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## పరీక్షలకు హాజరై విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన : అర్.వి. యస్.సి.వి.యస్. పూర్వ విద్యార్థులు




**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండల పరిధిలోనీ వేలూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే గైడ్ లు మరియు పరీక్ష సామాగ్రిని ఆర్.వి.యస్.సివి. యస్. హై స్కూల్ 1997 వ సంవత్సరం పూర్వవిద్యార్థిని, విద్యార్థులు నేడు అందించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శివ కుమారి మాట్లాడుతూ చిలకలూరిపేట లోని పూర్వ విద్యార్థులు మా స్కూల్ కి వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేయటం చాలా ఆనందం గా వుందన్నారు. పలు స్కూళ్ళలో విద్యార్థులకు అందించటం అభినందనీయమని కొనియాడారు.. మార్టూరు లోని శ్రీ శారదానికేతన్ పాఠశాలలో విద్యార్థుల కు అవసరమయ్యే నిత్యావసరాలు బియ్యం కందిపప్పు నూనెలు కూరగాయలు అందించారు కార్యక్రమంలో పాఠశాలలోని అధ్యాపకులు ఆర్ వి యస్ సి వి యస్ హై స్కూల్ 1997 సంవత్సరం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## కసాపురం నెట్టికంటూడికి రూ. 1.07 కోట్ల ఆదాయం



**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రోజున స్వామివారి హుండీ లెక్కింపు జరిగింది. ఇంతవరకు ఎప్పుడూ లేని విధంగా 106 రోజులకు గాను రూ. 1,07,33,695 నగదు 24 గ్రాముల బంగారం,1 కేజీ 450 గ్రాముల వెండి, 13 విదేశీ డాలర్లు, 5 డినామ్స్ ఆదాయం వచ్చింది ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మరియు దేవస్థాన కార్యా నిర్వహణ అధికారి శ్రీ మేడిపల్లి విజయరాజు, అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి సుధారాణి, ఏ ఈ ఓ వెంకటేశ్వరుడు, సూపరింటెండెంట్ వెంకటేశులు, ఇతర ఆలయ సిబ్బంది, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కసాపురం బ్రాంచ్ సిబ్బంది, పోలీసులు, గ్రామ ప్రజలు, బళ్లారి మరియు నంద్యాల ప్రాంతాల నుండి ఆలయ సేవకులు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు

## హాస్టల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కృష్?గిరి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డిప్యూటీ డైరక్టర్ బి.రాధిక విద్యార్థులకు సూచించారు.మండలంలోని కంబాలపాడు, ఎరుకల చెరువు గ్రామాల్లోని ఎస్సీ బాలుర హాస్టల్లను డిప్యూటి డైరెక్టర్ బి. రాధిక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న విద్యార్థులను ప్రతి రోజూ ఉదయం సాయంత్రం వారి చదువుతోపాటు ఆరోగ్యం, అలవాట్లను పరిశీలించాలని వార్డెన్ వెంకటేశ్వర్లుకు సూచించారు.అనంతరం హాస్టల్ లో విద్యార్థుల హాజరును, రికార్డులను, వంటగదితోపాటు భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అలీ భాష ఉన్నారు.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ

గరిస్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఎమ్మెల్యే






**రౌతులపూడి డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు నిర్వహించే ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు.. గర్భిణీ స్త్రీల ఆరోగ్య భద్రత, సుఖ ప్రసవం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో వైద్య బృందం ద్వారా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు, హై రిస్క్ కేసుల గుర్తింపు, అవసరమైన వైద్య సలహాలు ఈ సందరరేగా అందించారు. గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు, ఈ శిబిరానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అదనపు సౌకర్యంగా ఉచిత భోజన వసతి అందించేందుకు శ్రీ కత్తిపూడి గ్రామానికి చెందిన రాజా వత్సవాయి బుచ్చి సీతమ్మ మహారాణి బహుదూర్ సత్రం చైర్మన్ శ్రీ సోమారౌతు చంద్రమౌళి ముందుకు రావడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ భోజన సౌకర్యాలు, ఆసుపత్రిలో చేసిన ఏర్పాట్లు, వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహిళల భద్రత, ఆరోగ్యం, ప్రసవానంతర సంరక్షణ మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి,ఇద్దరు పేకాటరాయుళ్ళు అరెస్ట్.



**ఆలమూరు,డిసెంబర్ 9(అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చొప్పెల్ల శివార్లో మంగళవారం ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఇద్దరు పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.1610/లు నగదును స్వాధీనం చేసుకున్నామని,వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.ఎవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్షలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నేత రాంబాబు ను కలిసిన కార్మిక సంఘం నాయుకులు



**ప్రత్తిపాడు డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గెద్ద అప్పన్న, ఉపాధ్యక్షులు ధనేడి చిన్న, కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ వైసీపీ నాయకులు సుంకర రాంబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులను సుంకర రాంబాబు అభినందించారు. రాంబాబు మాట్లాడుతూ కార్మికుల సంఘానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు.

## అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రూ.లక్ష విరాళమిచ్చిన చెంచు పున్నయ్య : ప్రత్తిపాటి

నగదు చెక్కును ముఖ్యమంత్రికి అందించి, చెంచు పున్నయ్య సేవా గుణాన్ని తెలియచేశాను : ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పేదల కడుపు నింపుతున్న అన్నాక్యాంటీన్ల నిర్వహణకు దాతలు తమవంతు చేయూత అందించడం.. ప్రభుత్వ సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం కూడా గొప్ప ప్రజాసేవే అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ వాస్తవ్యులు, మాజీ మున్సిపల్ కమిషనర్ బొగ్గవరపు చెంచు పున్నయ్య తన సతీమణి బొగ్గవరపు రామ తులశమ్మ జ్ఞాపకార్థం అన్నాక్యాంటీన్ల నిర్వహణకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. చెంచు పున్నయ్య ఇచ్చిన నగదు చెక్కును సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి స్వయంగా అందజేసి, దాత సేవా గుణం గురించి తెలియచేయడం జరిగిందన్నారు. చెంచు పున్నయ్య గతంలో కూడా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారని, రాజకీయాలకు దూరమ య్యాక కూడా ప్రజలకు మంచి చేస్తున్న ఆయన సద్గుణాన్ని నియోజకవర్గ ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి ఈ సందరరేగా సూచించారు.

# తాను చిలకలూరిపేట నుండే పోటీ చేస్తా స్పష్టం చేసిన విడుదల రజనీ

మాజీ మంత్రి విడుదల రజిని మీడియా సమావేశం.

**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని తన నివాసంలో మంగళవారం మాజీ మంత్రి విడదల రజిని మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చిలకలూరిపేటనియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మొత్తం 64,511 సంతకాలు సేకరించినట్లు వెల్లడించారు రజిని,కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర?యం తీసుకోవడంతో, వైఎస్సార్సీపీ నిరసనలు చేపట్టిందని చెప్పారు.సేకరించిన సంతకాలను త్వరలోనే పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించనున్నట్లు తెలిపారు.

**5గురు విద్యార్థులు మృతి చెందటం బాధాకరం..**

చిలకలూరిపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఒక పోలీసు అధికారి కుమారుడు కావడం దురదృష్టకరమని, ప్రభుత్వం చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు తమ సహోద్యోగుల పిల్లలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు



చేయడమే పోలీసుల పని అయిందని ఆమె ఆరోపించారు. ఐదుగురు కుటుంబాల్లో విషాదం నింపిన వారిని కఠినంగా శిక్షించాలని,అలాగే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ కుటుంబాలకు సహాయం అందించాలన్నారు.

**బీసీ మహిళ పై తప్పుడు ప్రచారం**

బీసీ మహిళపై తప్పుడు ప్రచారం చేయడం టీడీపీ నేతల లక్ష్యమని వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# స్క్రబ్ టైఫస్ నియంత్రణకు గోకవరం మండలంలో ఆర్.ఆర్.టి బృందం విస్తృత పరిశీలన





**గోకవరం, డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ఈస్ట్ గోదావరి జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణ చర్యలను వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయి రాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్.ఆర్.టి) నిపుణుల బృందం ఈరోజు గోకవరం మండలాన్ని సందర్శించింది. జి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డా. నిఖిత సమక్షంలో ఈ బృందం పర్యటన చేపట్టింది. పర్యటనలో భాగంగా ప్రజలకు, గ్రామ పంచాయతీ రాజ్ విభాగం, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ తదితర శాఖల సిబ్బందికి స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పారిశుభ్రత ప్రాధాన్యత, కీటకాల నియంత్రణ, వ్యాధి సోకినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రత్యేకించి రైతులు, పంట పొలాల్లో పని చేసే కార్మికులు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. అదే సమయంలో గోకవరం%--%1 సచివాలయ పరిధిలోని రమన్నాదొర వీధిలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేలెన్స్ కార్యకలాపాలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అత్యంత కీలకమని సూచించారు. పశువుల కొట్టాలు, చెత్త పేరుకునే ప్రదేశాలు, నిల్వ నీటి ప్రాంతాల్లో పరిశుభ్రతను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రజలకు సూచించారు. మండలంలోని అన్ని సంబంధిత శాఖలతో సమన్వయంగా గ్రామాల్లో వెక్టర్ కంట్రోల్ కార్యక్రమాలు, ఐ.ఈ.సి కార్యకలాపాలు, ఫీవర్ సర్వేలు, ఆస్పత్రుల్లో నమూనాల సేకరణ, తక్షణ చికిత్స అందుబాటు వంటి చర్యలను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్.టి నిపుణుల బృందంలోని స్పెషలిస్ట్ వైద్యుడు దుర్గాప్రసాద్, జిల్లా సర్వేలెన్స్ అధికారి రాజీవ్, ఎల్.ఎస్.ఎస్.టీ.పి. శాస్త్రి, హెల్త్ సూపర్వైజర్లు సురేష్ బాబు, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పులపర్తి బుజ్జి, స్థానిక వైద్య సిబ్బంది రమ్య, వెంకట లక్ష్మి, నాగేశ్వరరావు, పవన్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆశాజ్యోతి సోనియగాంధీ

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష?.

**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, సుల్తానా రజియా, సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ ల కోవలో దేశ ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించి కోట్లాదిమంది పేద ప్రజలతో అమ్మ అని పిలిపించుకున్న ఆదర్శ మహిళా సోనియా గాంధీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష? అన్నారు. ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ 79వ జన్మదినం చిలకలూరిపేటలో కళాశాల విద్యార్థినుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోనియాగాంధీ జన్మదిన కేకును కాలేజీ విద్యార్థినులతో కలిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కరీమున్ కట్ చేసి విద్యార్థినులకు తినిపించడం జరిగింది. ఈ సందరరేగా విద్యార్థినులకు ప్రయోజనకరమైన వ్యక్తిత్వ వికాసాన్ని



పెంపొందించే పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర బాలల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు రచించిన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా రాధాకృష? మాట్లాడుతూ మహిళలు ఏ అంశంలోనూ పురుషులకు తీసిపోరని అన్ని రంగాలలో పురుషుల కన్నా మిన్నగా రాణిస్తూ దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచపు అంచులకు చేరుస్తున్నారని మహిళా శక్తిని కొనియాడారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి గురువులు నిర్దేశించిన మార్గనిర్దేశంలో ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం ద్వారా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తాము విద్యను అభ్యసించిన కళాశాలకు తమ జన్మభూమికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమున్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగ ఆంజనేయులు, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సాగి నరసింహారావు జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కారుచోల స్వప్న కుమార్ షేక్ సుభాని,శానం అరుణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పిచ్చయ్య చారి, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ పోతవరం మహమ్మద్ గౌస్ భారత జాతీయ విద్యార్థి సంఘం నాయకులు షేక్ జానీ, మంచా పరిమల్, మురుగుల రవి కుమార్, బీసీ నాయకులు నాంపల్లి శ్రీనివాసరావు మంగళగిరి శ్రీనివాసరావు అన్నలదాసు డేవిడ్ కే శ్రీనివాసరావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరిట రైతుల్ని నష'పరిస్తే ఎలా..? : ప్రత్తిపాటి

సమస్య తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడితో చర్చించి రైతులకు న్యాయం జరేగేలా చూస్తాను.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్నితనిఖీ చేసి, రైతులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సీసీఐ కొనుగోళ్లపై పత్తి రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎంతో కష్టపడి పత్తిని తీసుకొస్తే నిబంధనల పేరిట వెనక్కు పంపడం న్యాయం కాదని, నాణ్యత తక్కువ ఉన్న పత్తికి కూగా తగిన ధర నిర?యించి కొనుగోలు జరిపి రైతులకు న్యాయం చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సీసీఐ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు.నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష? ఎంటర్ ప్రైజెస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రత్తిపాటి తనిఖీచేశారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. అనంతరం సీసీఐ, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, పట్టువిడుపులతో వ్యవహరించి వారిని ఆదుకోవాలని ప్రత్తిపాటి సీసీఐ అధికారుల్ని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**పత్తిని వెనక్కు తీసుకెళ్లడం ఎంత కష్టమో ఆలోచించాలి...**

మొంథా తుపాన్ వల్ల, అధికవర్షాల వల్ల పత్తి నాణ్యతలో 5 శాతం తేడా వచ్చిందని, దాంతో గుడ్డికాయ ఎక్కువగా ఉన్నపత్తిని తీసేసి, మంచి పత్తికి తగిన ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారని, కానీ సీసీఐ ఆదేశాలు అలా లేవని అధికారులు చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దూరాభారం నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని మరలా వెనక్కు తీసుకెళ్లాలంటే ఏ రైతుకైనా ఇబ్బందేనన్న ప్రత్తిపాటి.. ధర తగ్గించి,.. నాణ్యతలేని సరుకును మినహాయించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇదే అంశాన్ని ఇక్కడున్న బయ్యర్లతో మాట్లాడితే, వారు తాము అలా సీసీఐ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు చేపట్టలేమని చెప్పినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**జీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ చెప్పారు**

సమస్య తీవ్రత.. రైతాంగం ఇబ్బందుల దృష్ట్యా వెంటనే కలెక్టర్ తో మాట్లాడగా, వారు కూడా గుడ్డికాయ ఉన్న పత్తిని మినహాయించి మిగిలిన దాన్ని మంచి ధరకు తీసుకోవాలని బయ్యర్లకు సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రైతుల కష్టాలు, తన సూచనలపై సీసీఐ జీఎంతో మాట్లాడతానని, నిబంధనలు సడలిచేంలా చూస్తానని కలెక్టర్ తెలిపినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొనుగోళ్లు 5 రోజులు జరిగేలా చేడతామని ఈ సందరరేగా సీసీఐ అధికారులు ప్రత్తిపాటికి చెప్పారు.

**సమస్యల్ని ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళతాను**

ఎంత పత్తిని కొనుగోలు చేసినా రైతు కష్టం.. నష్టం భరించలేనిది..ఎవరూ పూడ్చలేనిదన్న ప్రత్తిపాటి.. స్లాట్ రిజర్వేషన్ పరిమితిని పెంచాలని అధికారులకు సూచించామన్నారు.30 శాతం కొనుగోళ్ల పరిమితి పెంచితే 1200 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయవచ్చన్నారు. ఒక క్వింటాల్ కు ఎంత గుడ్డికాయ ఉంటుం దో లెక్కించి, దానికి అనుణంగా కొనుగోళ్లు చేపట్టేలా చూడాలని సీసీఐ అధికారుల్ని, బయ్యర్లను కోరడం జరిగిందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకెళ్లి,, సీసీఐ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి.. రైతుల సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. స్లాట్ రిజర్వేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా కాకుండా జిల్లాలవారీగా అమలు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతామని ప్రత్తిపాటి తెలిపారు. ప్రస్తుతం మూడు రోజులు మాత్రమే కొనసాగుతున్న కొనుగోళ్లను 5 రోజులకు పెంచాలి గతంలోనే కలెక్టర్ కు సూచించామని, దానిపై సీసీఐ



అధికారులు అంగీకరించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ రైతులకు అనుకూలంగా ఉంటేనే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఏదిఏమైనా బయ్యర్లు కాస్త పారదర్శకంగా వ్యవహరిస్తేనే రైతుల సమస్య పరిష్కారమవుతుందన్నారు. పత్తిని బూరాల్లో కాకుండా లూజ్ గా తీసుకు రమ్మని బయ్యర్లు కండిషన్ పెట్టారని దాన్ని కూడా తొలగించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. చిలకలూరిపేట పరిధిలో 5 సీసీఐ కొనుగోలు కేంద్రాలుండగా, ఒక్కో కేంద్రంలో 1200 క్వింటాళ్ల చొప్పున రోజుకు 6 వేల క్వింటాళ్లు కొనుగోలు చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. , కానీ కేంద్రాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 40వేల క్వింటాళ్లు మాత్రమే కొన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఏది ఏమైనా రైతాంగం సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెడితేనే, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.. సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన ప్రత్తిపాటి వెంట టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర? చంద్రరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సిసిఐ అధికారులు, మార్కెటింగ్ అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనక్కి తీసుకోవాలి: వైసీపీ నాయకుల డిమాండ్



**నందికొట్కూర్ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద, మధ్యతరగతి విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని వైసీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి అన్నారు. నందికొట్కూరు వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్ స్వగృహంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రైవేటీకరణ జరిగితే పేదలకు అందుతున్న నాణ్యమైన ఉచిత వైద్యం తగ్గిపోతుందని, సూపర్ స్పెషాలిటీ సేవలు దూరమవుతాయని, లక్ష కోట్ల రూపాయల ప్రజా పెట్టుబడి వృథా అవుతుందని తెలిపారు. ప్రజా డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను విభజించకూడదని, ఆరోగ్య రంగాన్ని బలపర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకూడదని, ప్రజలు%--%విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చేర్మెన్ తువ్వా రామకృషా?రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెరుకుపల్లిలో ఎన్ సి సి యూనిట్ ప్రారంభం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష? డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** చెరుకుపల్లిజి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెరుకుపల్లి లో జాతీయ కేడెట్ దళం ఎన్ సి సి యూనిట్ ను ఒక గొప్ప వేడుకగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి ప్రిన్సిపల్ కే సుభాష్ చంద్రబోస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే శివ ప్రసాద్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు ప్రత్యేక అతిథులుగా కల్నల్ ఉదయ్ కుమార్ మరియు లెఫ్టినెంట్ కల్నల్ మహేష్ హాజరై ఎన్ సి సి యూనిట్ ప్రారంభోత్సవాన్ని అధికారికంగా ప్రకటించారు ప్రిన్సిపల్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఎన్ సి సి యూనిట్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ నాయకత్వ నైపుణ్యాలు జాతీయ సేవాభావం పెంపొందుతాయి అని భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దబడతారు అని తెలిపారు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ శిక్షణా శిబిరాలు శారీరక దృఢత్వం స్వీయ నియంత్రణ జట్టు స్ఫూర్తి, దేశ సేవ వంటి విలువలు ఎన్ సి సి ద్వారా విద్యార్థుల్లో బలపడతాయి అని అన్నారు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెరుకుపల్లి ఈ సందరరేగా దేశ గౌరవాన్ని పెంచే విధంగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేసింది ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 2 కోట్ల 5 లక్షలతో శరవేగంగా పనులు

**ఎక్కడా లేని విధంగా పూలే అంబేద్కర్ భవనం**

**బడుగు బలహీనవర్గాల ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణం**

**భవన నిర్మానికి మరో రూ. 80లక్షలు అవసరం**

**ఐదారు నెలల్లో పూర్తిచేయాలన్నదే సంకల్పం**

**విద్యార్థుల వసతితో స్టడీ సర్కిల్ వినియోగించుకునేలా చర్యలు**

**ఇప్పటి వరకు రూ 6కోట్లకు పైగా సిఎస్సార్ నిధులు తెచ్చాం**

**మరి గత ఐదేళ్లలో సిఎస్సార్ నిధులు ఎక్కడికి పోయాయి**

**ప్రణాళికా బద్ధంగా పుష్కరాల పనులు**

**పూలే అంబేద్కర్ భవన నిర్మాణ సమీక్షించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**





**రాజమహేంద్రవరం, డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గోదావరి గట్టున ప్రతిషా'త్మకంగా రివర్ ఫ్రెంట్ అభివ ృద్ధి చేసుకుంటున్న నేపథ్యంలో గట్టు ఎదురుగా నిర్మిస్తున్న పూలే అంబేద్కర్ భవన పనులు రూ. 2కోట్ల 5లక్షలతో శరవేగంగా జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. దేశంలో ఎక్కడైనా సరే, అంబేద్కర్ భవన్, పూలే భవన్ లు వేరువేరుగా చాలా చోట్ల ఉన్నాయని, రెండూ కలిపి నిర్మిస్తున్న భవనం ఇదేనని ఆయన అన్నారు. ఇక్కడ బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా ఉండడంతో వారి ఆలోచనలకు అనుగుణంగా నిర్మిస్తున్నామని తెలిపారు. గోదావరి గట్టు ఎలక్ట్రిసిటీ ఆఫీసు సమీపంలో నిర్మాణంలో ఉన్న పూలే అంబేద్కర్ భవన్ ను ఎమ్మెల్యే వాసు మంగళవారం కూటమి నాయకులు, అధికారులతో కల్సి పరిశీలించారు. అభివ ృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సహకారంతో గత ఏడాది రూ. 80లక్షలు, ఈ ఏడాది రూ 50లక్షలు ఎంపీ లాడ్స్ మంజూరు కావడంతో టెండర్లు పిలిచి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎపి పేపర్ మిల్లు నుంచి రూ 50లక్షలు, రాజ్యసభ సభ్యులు బీరం మస్తాన్ రావు యాదవ్ సహకారంతో ఎంపీ లాడ్స్ రూ 25లక్షలు తీసుకు రావడం జరిగిందని ఆయన చెప్పారు. అవి కూడా టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మరో రూ. 80లక్షలు తీసుకొస్తే మొత్తం పనులు సమగ్రంగా పూర్తికాగలవని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈమేరకు నిధులు కావాలనిపార్లమెంట్, రాజ్యసభ సభ్యులను అడిగామని ఆయన తెలిపారు. వాళ్ళు కూడా హామీ ఇచ్చారని, మరో ఐదారు నెలల్లో పనులు పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చూస్తునట్టు ఆయన చెప్పారు. పైన విద్యార్థులు వసతి పొంది, స్టడీ సర్కిల్ గా వినియోగించుకునేలా చేయాలన్నది మూల్ నివాస్ వేదిక ఆశయమని, ఈ ఆలోచనను గౌరవిస్తూ తగు కార్యక్రమాలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు చెప్పారు.కార్పొరేషన్ పరంగా చేసేవి చూస్తూనే, లోక్ సభ, రాజ్య సభ సభ్యుల నుంచి ఎంపీ లాడ్స్ తీసుకు రావడంతో పాటు అధికంగా సిస్సార్ నిధులు కూడా సమీకరించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈ 18నెలల్లో రాజమండ్రి సిటీ నియోజక వర్గం నుంచి రూ 6కోట్లకు పైగా సిఎస్సార్ నిధులు తీసుకు వచ్చి, తమ చిత్తశుద్ధి నిరూపించామని గర్వంగా చెబుతున్నామని ఆయన అన్నారు. ఇప్పటివరకూ ఏ శాసనసభ్యుడు ఇంతపెద్ద ఎత్తున సిఎస్సార్ నిధులు తీసుకురాలేదని, ఇలా తేవడం సామాన్య విషయం కాదని ఎమ్మెల్యే వాసు అన్నారు. మరో రూ. 80లక్షలు కూడా సిఎస్సార్ నిధులు తీసుకు రాబోతున్నామని, ఈ నిధులతో ఎక్కువగా విద్యకు, వైద్యానికి, కమ్యూనిటీ హాల్స్ కి ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన వివరించారు. ఈ 18 నెలల్లో ఇంతపెద్దమొత్తంలో సిఎస్సార్ నిధులు తీసుకువచ్చా మని, మరి గత ఐదేళ్లలో సిఎస్సార్ నిధులు ఏమైపోయాయని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి హయాంలో ఇచ్చిన సంస్థలు గతంలో కూడా సిఎస్సార్ నిధులు ఇచ్చే అవకాశం ఉందని, మరి ఎక్కడికి పోయాయని ఆయన అన్నారు. చేతకాని తనమా, సూట్ కేసులకు కక్కుర్తిపడి వదిలేశారా అనేది ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం గత పాలకులకు ఉందన్నారు. పుష్కరాల సమీక్ష సందర్భంగా నగరంలో డ్రైనేజి కోసం రూ 100కోట్లతో అంచనాలు తయారుచేయ మనడం, అవి తయారవ్వడం అయిందని ఆయన చెప్పారు. ప్రతివార్డులో పనుల అంచనాలు, ఘాట్ లో అభివ ృద్ధి, కొత్త ఘాట్ ల ఏర్పాటు వంటివి కూడా అంచనాలు సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా ఏడాదిన్నర పైగా కాలం ఉందని, అప్పటికప్పుడు కాకుండా ప్రణాళికా బద్ధంగా పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఘాట్ లు కూడా కట్టేసి వదిలేయకుండా అక్కడ టూరిజం అభివ ృద్ధిలో భాగంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటుచేయడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# మెడికల్ కళాశాలలపై ప్రైవేటుకరణ చంద్రబాబు నాయుడు దుర్మార్గపు పాలన

**నియోజకవర్గంలో 60,900 పైచిలుకు సంతకాలు సేకరణ**

**ఆర్థిక వనరులు లేని జిల్లాగా నాలుగు నియోజకవర్గాలను**

**మార్కాపురం జిల్లా చేయటం కూటమి నేతలకు సిగ్గు ఉండాలి**

**జిల్లా వైసీపీ పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి**

**వై పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**







**యర్రగొండపాలెం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్రంలో కుట్రల కూటమి ప్రభుత్వం పేద ప్రజలను దగా చేస్తుందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు.పట్టణంలో స్థానిక వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా వైసీపీ పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి,యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడు కెవి రమణా రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ప్రాణాలను రక్షించేందుకు,పేద విద్యార్థులు వైద్య విద్యను అందించేందుకు వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నిర్మించిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి తన పార్టీ నేతలకు దోచిపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుర్మార్గపు పాలన చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కళాశాలలను ప్రభుత్వమే నడిపే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇప్పటికే నియోజకవర్గంలో 60,900 మంది నుండి సంతకాలు సేకరించి పార్టీ ఇచ్చిన యాప్ లో ఆన్లైన్ చేసి పొందుపరచినట్లు తెలిపారు.తన సొంత మామా ఎన్టీఆర్ నుండి తెలుగుదేశం పార్టీని లాక్కొని మోసం చేసిన నీచ చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని విమర్శించారు.తన రాజకీయ స్వార్థం కోసం ఆర్థిక వనరులు లేని జిల్లాగా నాలుగు నియోజకవర్గాలను మార్కాపురం జిల్లా చేయటం కూటమి నేతలకు సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు.ఆర్థిక వనరులు ఉన్న దర్శి నియోజకవర్గాన్ని పక్కన పెట్టి కొండ ప్రాంతాన్ని జిల్లా చేసి ఏమి సాధించామని కూటమి నేతలు సంబరాలు చేసుకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు.వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.ఈ నియోజకవర్గంలో అవినీతికి పాల్పడుతూ ప్రతి పనిలో కమిషన్లు తీసుకుంటున్న వ్యక్తికి పోలీసులు పార్టీ కార్యకర్తలగా కేక్లు కట్ చేయించి సంబరాలు చేసుకోవటం ఏమిటని ప్రశ్నించారు.పోలీసులు తన డ్రస్ పై ఉన్న నీతిని చూపే సంహల గుర్తులను మరచి ప్రవర్తించడం చూస్తుంటే వీళ్ళు ప్రజలకు రక్షణ కల్పిస్తారనే నమ్మకం లేదని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కాకుండా కేవలం తన తెలుగుదేశం పార్టీకె ముఖ్యమంత్రిగా పాలన చేస్తున్నారని ఆరోపించారు.యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని భర్తలు మరణించిన వితంతువులకు వైసీపీ పార్టీ రంగు పులిమి వారికి పెన్షన్ రాకుండా చేశారని ఆరోపించారు.రాష్ట్రంలో రైతు పండించిన ధాన్యానికి కనీసం మద్దతు ధర కూడా కల్పించలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉందని ఆరోపించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పి కోట్ల రూపాయలు దోచుకొని ఓట్లు కోనుక్కోవడం కోసమే పాలకులు ఈ దుర్మార్గానికి పాల్పడుతుందని విమర్శించారు.వైసీపీ హయాంలో రాష్ట్రంలో 15078 సచివాలయులు,10 వేళా రైతు భరోసా కేంద్రాలు,10 వేలు విలేజ్ క్లినిక్లు,17 మెడికల్ కళాశాలలు,ఫిషింగ్ హార్బర్లు,పోర్టులు,నాడు నేడు కింద పాఠశాలలు నిర్మించి 5 సంవత్సరాలలో దేశంలోనే రాష్టాన్ని నెంబర్ వన్ గా నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఎంతటి పోరటలకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ సమావేశంలో ఎంపిపి దొంత కిరణ్ గౌడ్,జడ్పీటీసీలు విజయ్ భాస్కర్,వాగ్యా నాయక్,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి రెడ్డి, మండల కన్వీనర్లు ముసలా రెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు,వెంకట రమణా రెడ్డి,క ృషా?రెడ్డి,సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర విమానాయన మంత్రి అసలు ఉన్నాడా?





**ఇండిగో సంస్థ ఇంత సంక్షోభంలో ఉంటే మంత్రి ఏంచేస్తునట్టు?**

**డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం మన భారత దేశం తెలుగు వాళ్ళ పరువు తీస్తున్న సివిల్ యావియేషన్ రంగంలో మినిస్టర్ ఎవరైనా ఉన్నారంటే రామ్మోహన్ నాయుడు, భారతదేశమంతా గమనిస్తుంది,,, రాజమహేంద్రవరంబీ అఖండ భూమిబీ ప్రజల యొక్క సేఫ్టీ ప్రికాషన్స్ గాలికి వదిలేసారు, జరగకూడని ప్రమాదం జరిగితే ప్రజలు నష్టపోతారు, ఫ్లైట్ ను ప్రశాంతంగా టేక్ ఆఫ్ చేయాలి, అహ్మదాబాద్ ఘటన మరువక ముందే మరో ఘటన తెర మీదకి రాకూడదు, ఆంధ్రప్రదేశ్ పరువును మంట కలుపుతున్న ఇన్ కానిడేన్స్ మినిస్టర్ ఇండిగో రెస్టింగ్ పీరియడ్ 36 గంటలు ఇస్తున్నారు రెండు మూడు రోజులు లీవ్ పెడితే వారం రోజులపాటు గోడ్డు చాకిరి చేయాల్సిందే. భారతదేశంలో ప్రజల ప్రాణాలను తేలికగా అంచనా వేస్తున్నారు, లైట్స్ యొక్క సేఫ్టీ కండిషన్స్ పబ్లిక్ బోర్డులో ప్రకటించాలి బిరాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న విషయాలు పట్టవా మీకు నారా వారు! బిఇంక రాజమండ్రి శాసన సభ్యుడు గురించి చెప్పడానికి మాటలు లేవు? బిపాత్రికేయుల సమావేశం లో జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్.. ఈ రోజు రాజమండ్రి పార్టీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్... ప్రపంచలోనే అత్యధిక జనాభా కలిగిన ఈ దేశం లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఇండిగో విమానయాన సంస్థ ఆంతరంగిక సమస్యల వలన కొన్ని వేల మంది ప్రయాణికుల ఇక్కట్లు మనం గమనిస్తూనే ఉన్నాం... విచిత్రం ఏమిటంటే విమానయాన శాఖా మంత్రి సాక్షాత్తు మన తెలుగు వాడే రామ్మోహన్ నాయుడు అసలు ఇప్పటి వరకు విమానయాన శాఖకు ఇంతటి చెత్త మంత్రి లేడు అంటే అతిశయోక్తి కాదేమో! సమస్యలు, సిబ్బంది కొరత, పైలెట్ సిబ్బంది కొరత, ఇన్ని సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు మానేసి మంత్రి ఏమి చేస్తునట్టు? ఇంకా విచిత్రం ఏమిటంటే నారా లోకేష్ ఈ సమస్య ను పర్యవేక్షిస్తున్నారు అని చెప్పడం మరీ విడ్డూరం! అసలు నారా లోకేష్ ఎవరు? అసలు టీడీపీ ప్రభుత్వ ప్రతినిధులు వారు వాళ్ళ వేషాలు అసలు రాష్ట్రం ఎటు పోతుందో? ఇటీవల రాజమండ్రి లో ఒక బాలింత తగిన వైద్య సదుపాయం అందక చనిపోవడం, ఒక రోజుల పాపకి తల్లి లేకుండా చేసిన వైద్యుల నిర్వాకం! దీని మీద స్థానిక శాసన సభ్యుడు స్పందన లేదు అసలు ఆ బాబు ఉన్నారా అసలు! రాష్ట్రంలో వైద్య ప్రమాణాలు లేక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలు ప్రాణాలతో చెలగటం ఆడుతున్న సిబ్బంది! ప్రభుత్వం ఇదంతా జరుగుతుంటే చోద్యం చూస్తుంది పైగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం కోసం విస్త ృత ప్రయత్నాలు దానికి నిరసనగా జగనన్న పార్టీ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తూ కోటి సంతకాల సేకరణకు సిద్ధం అని అందరికీ తెలిసిందే! టీడీపీ పాలకుల్లారా మేలుకోండి!ప్రజలను వారి బాగోగులను పట్టించుకోండి!వారి ఆరోగ్యం మీద శ్రద్ధ వహించండి!లేదా మీరు చరిత్ర హీనులు అవుతారు అనడంలో అతిశయోక్తి లేదు అని భరత్ హితవు పలికారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం



**త్రిపురాంతకం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** పాత అన్నసముద్రం గ్రామంలో శనివారం జరిగిన అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉత్సాహాలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి నామస్మరణతో దేవాలయం చేరుకొని, సంప్రదాయ పద్ధతిలో ఇరుముడి కట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామం మొత్తం భక్తి తరంగాలతో ముంచెత్తినట్లు కనిపించింది. పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, హోమం, స్వామి అయ్యప్ప ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించగా, ఇరుముడి కట్టుకున్న మాలధారులు శోభాయాత్రగా గ్రామ వీధువీధులుగా నడిచి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొనడం ఈ ఉత్సవానికి మరింత ఆధ్యాత్మికతను చేకూర్చింది. ఈ మహోత్సవంలో ప్రాంతం మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు పాతకోటి రాజేశ్వరరావు ప్రత్యేకంగా పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమ నిర్వహణలో భాగమైన యువజన సంఘాలను మరియు సేవాదారులను ఆయన ప్రశంసించారు. భక్తుల సౌకర్యార్థం గ్రామ యువజన సంఘం, మహిళా సంఘాలు, స్థానిక సేవా దళాలు నీటి పంపిణీ, ఆరోగ్య సహాయం, మార్గదర్శక సేవలు వంటి అనేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అత్యంత శాంతియుతంగా, భక్తి పరవశంతో ముగిసేలా వారు కీలక పాత్ర పోషించారు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన భోజన కార్యక్రమం ప్రత్యేక హైలైట్గా నిలిచింది. భక్తులు, గ్రామ ప్రజలు, చిన్నా పెద్దా అందరికీ ప్రేమతో, ఆదరాభిమానాలతో భోజనం వడ్డించబడింది. భోజన కార్యక్రమం కోసం గ్రామ పెద్దలు, సేవాదారులు, మహిళా సంఘాలు కలిసి చేసిన సేవను భక్తులు ఎంతో ప్రశంసించారు. ముగింపులో గ్రామ పెద్దలు మాట్లాడుతూ, పాత అన్నసముద్రం గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అయ్యప్ప ఇరుముడి మహోత్సవం గ్రామ గర్వకారణమని, భక్తుల ఏకత్వం ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని కొనసాగించే శక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించిన నిర్వాహకులు, సేవాదారులు, గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. పాత అన్నసముద్రం గ్రామంలో జరిగిన ఈ భక్తి పర్వం పాల్గొన్న ప్రతి ఒక్కరి హ ృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఏపీయూడబ్ల్యూజే సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం



**చిలకలూరిపేట డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రశాంతి వ ృద్ధాశ్రమంలో ఒక ముఖ్యమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులలో ఒకరు తమ అమ్మమ్మ జ్ఞాపకార్థంగా వ ృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి హాజరై మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రేమ జీవితంలో విలువైన అనుభవాలను, ఆశీర్వాదాలను అందించే వ ృద్ధులకు సేవ చేయడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఉదాటించారు.కేవలం వ ృత్తి పరమైన బాధ్యతలతో పాటు, ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు. తమ అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక మంచి కార్యక్రమం ద్వారా ఇతరుల ఆకలి తీర్చడానికి క ృషి చేసిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రటరీ షేక్ దరియావలి గూడూరు సుబ్బు, కొచ్చర్ల చందు, పెనుమల మనోహర్, నరసింహల శ్రీకాంత్ ,సభ్యులు వ ృద్ధాశ్రమం నిర్వాహకులు మరియు పలువురు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్స్కూల్ విద్యార్థికి అథ్లెటిక్స్లో బంగారు పతకం





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు క ృష?డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండల కేంద్రంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కే. యశ్వంత్ ఈశ్వర్ రెడ్డి కి అథ్లెటిక్స్ విభా గంలో 400 మీటర్ల హర్డిల్స్ నందు బం గారు పథకం సాధిం ?. 2025, 26 2 ద్యా సంవత్సరానికి గాను అండర్ 19 విభాగంలో 10వ తరగతి విద్యార్థి ఈశ్వర్ రెడ్డి ఏలూరులో జరిగిన అథెల్టిక్స్ పోటీల్లో తన సత్తా చాటి బంగారు పథకాన్ని సాధించారు ఎస్ జి ఎఫ్ ఐ ఆంధ్రప్రదేష్ రాష్ట్ర అథెల్టిక్స్ అండర్ 19 విభాగంలో ఈశ్వర్ రెడ్డి తన ప్రదర్శ నను కనపరిచి గోల్డ్ మెడ సాగించాడు తమ పాఠశాల విద్యార్థి అథ్లెటిక్స్ భాగంలో బంగారు పథకం సాధించడం పట్ల డిపిఎస్ స్కూల్ గ్రూప్ చైర్మన్ పైన ఏడుకొం డలు రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ పి. సాయి రంగారెడ్డి ప్రిన్సిపాల్ కే సుభాష్ చంద్రబోస్ లు విద్యార్థిని అభినందించారు

## మార్షల్ ఆర్ట్స్ క్రీడల వలన మహిళల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

**ఖేలో ఇండియా క్రీడలలో భాగంగా రాష్ట్రస్థాయి 2వ ఉమెన్ ఉషు క్రీడా పోటీలు ప్రారంభం**






**రాజమహేంద్రవరం, డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం మాజీ కార్పొరేటర్, వైఎస్ఆర్సిపి నాయకులు అజ్జరపు వాసు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం, మోరంపూడి సెంటర్లో ఉన్న ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ ఫంక్షన్ హాల్ లో ఏపీ స్టేట్ ఉమెన్ ఉషూ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ హాజరయ్యారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఉమెన్ ఉషూ పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖేలో ఇండియా క్రీడల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ వాసు ఆధ్వర్యంలో జరగుతున్నయ్. మాజీ ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ రాజమండ్రిలో ఖేలో ఇండియా క్రీడలలో భాగంగా రాష్ట్రస్థాయి ఉమెన్ ఉషూ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి క్రీడల వల్ల మహిళలలో సెల్ఫ్ డిఫెన్స్( స్వీయ రక్షణ ) అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. ఉష క్రీడా మదర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అని తెలిపారు. ఈ క్రియా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని వివరించారు. క్రీడా నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలను నేషనల్ అథెలెట్ అకాడమీ గుర్తించిందని తెలిపారు. జిల్లా సెక్రెటరీ ఆర్. సుందర్ రావు, ప్రెసిడెంట్ తాను కలిసి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో సుమారు 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం. ఆదిశేషు, సెక్రటరీ వీ. నరసింహారావు, జిల్లా ప్రెసిడెంట్ వాసు సెక్రటరీ ఆర్ . సుందరం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై ఫిర్యాదుచేస్తే తక్షణం స్పందించిన పుదుచ్చేరి

**శాంతి భద్రతలశాఖ అధికారి ఆర్. సత్యసుందరం**



**యానాం డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యానం ద్రాక్షారామ రోడ్డులో పోలేరమ్మ గుడి వద్దఉన్న హిందుస్థాన్ పెట్రోల్ బంకు,భారత పెట్రోలియం బంకుల వద్ద ట్రావెల్స్ బస్సులు రోడ్డుపై నిలిపివేయడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుండడంవల్ల స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు- బాటసారులు- వాహనదారులు- ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రతీరోజు ఇదేపరిస్థితి నెలకొంటుందని పలుమార్లు యానాం ట్రాఫిక్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ప్రజలు ఫిర్యాదులు చేసినా పోలీసు అధికారులు స్పందించడం లేదని, పుదుచ్చేరి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శాంతిభద్రతలు శాఖ అధికారి ఆర్.సత్యసుందరం కు ప్రజలు ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదు చేసిన మరునాడే పెట్రోలు బంకులవద్ద ఇద్దరు పోలీసు అధికారులను నియమించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా బాటసారులకు- విద్యార్థులకు- వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాచేసిన ఆర్. సత్యసుందరం పోలీసు ఉన్నతాధికారి. ప్రజాసమస్యపై ఫిర్యాదుచేసిన రోజునే తక్షణమే స్పందించి యానం పోలీసు అధికారులకు సూచనలుఇచ్చి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేయించిన సత్యసుందరం లాంటి పోలీసు ఉన్నతాధికారికి పలువురు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు..ఇటువంటి బాధ్యతగల ప్రభుత్వ పోలీసు అధికారులే దేశానికి అవసరమని పలువురు ప్రజలు కొనియాడారు..

## కృత్రిమ మేధస్సు నైపుణ్యత పై మహిళా డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మారుతున్న విద్యా ప్రమాణాలతో ద ృష్ట్యా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (క ృత్రిమ మేధస్సు) అవగాహన లో భాగంగా మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కోసం వర్క్ షాప్ నిర్వహించారు. పాడేరు డిగ్రీ ప్రిన్సిపాల్ వి. చిట్టిబాబు ఆధ్వర్యంలో మంగళవారం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ వర్క్ షాప్ లో క ృతిమ మేధస్సు పరిచయం లో ఏ ఒన్ వినియోగాలు, మరియు ప్రమాదాలు, జనరేటర్ ఏ ఒన్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఏ ఒన్ ఉపయో చిత్రాలు, వీడియోలు, పి పి టి లు, వైబ్ సైట్లు,రూపొందించటం, మెషిన్ లెర్నింగ్, డిప్ లేర్నింగ్ ఎఎల్ పి (నేచురల్ లాంగ్వేజ్ ప్రోసిడింగ్) ఈ వర్క్ షాప్ లో పూర్తి వివరాలతో బోధించనున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శేఖర్ , రాజబాబు, క ృష?, తేజేశ్వర్,పలువురు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య సదస్సు ఏర్పాటు




**యర్రగొండపాలెంఅఖండ భూమి:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశుగణభివ ృద్ధి,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల మిషన్ అనే స్కీం కింద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ చిన్న బాలు నాయక్ మాట్లాడుతూ గేదెల్లో లింగ నిర్ధారణ వీర్యం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ దూడల పెంపకంలో కలిగే లాభాల గురించి యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ నాగుల మీరా మాట్లాడుతూ పశువుల్లో వచ్చే వ్యాధులు,వ్యాధుల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. అలాగే పశువులు ఇచ్చే పాల దిగుబడిలో తీసుకోవాల్సిన మెలకువల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సదస్సులో 60 దూడలలో నట్టల నివారణ మందులు, 22 గర్భకోశాక వ్యాధులకు మరియు 46 పశువులలో వివిధ వ్యాధుల నివారణకు మందులు పంపిణీ చేయడం జరిగినట్లు తెలిపారు. అలాగే 65 కేజీల మినరల్ మిక్చర్ ను రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంత్రు నాయక్, ఎల్ ఎస్ ఏ మంత్ర నాయక్, పుల్లారెడ్డి, శివా నాయక్, బాదరయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ఎంపికల్లో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి








**డోన్ డిసెంబర్ 9 (అఖండ భూమి న్యూస్):** బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో నిర్వహించిన బేతంచర్ల మండల స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రీడా ఎంపిక పోటీలకు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పురుష ఉపాధ్యాయుల కోసం క్రికెట్, మహిళా ఉపాధ్యాయుల కోసం త్రోబాల్ విభాగాల్లో ఎంపికలు జరగగా, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు విద్యతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనడం ఎంతో హర్షణీయమైన విషయం. శారీరక దారుఢ్యం, జట్టు స్ఫూర్తి, క్రీడాసూర్తీ ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల్లో సహజంగా పెంపొందుతాయి" అని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్త ృతంగా నిర్వహించే దిశగా తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక







వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

1 / 5

గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.

2 / 5

అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.

3 / 5

అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.

4 / 5

అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.

## వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

## అభివృద్ధి అంశంపై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కలెక్టర్‌తో భేటీ



**డోన్ డిసెంబర్ 09 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గణియని ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి కార్యక్రమాలపై కీలక చర్చలు జరిపారు. డోన్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వనరులు సమర్థంగా ప్రజలకు చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేస్తామని, అభివృద్ధి పనులకు వేగాన్ని పెంపొందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## పారా ఒలంపిక్స్ లో జోగంపేట జెడ్పి స్కూల్ దివ్యాంగ విద్యార్థి కి మొదటి స్థానం



**గొలుగొండ డిసెంబర్ 9 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దివ్యాంగ విద్యార్థికి అనకాపల్లి జిల్లా పారా ఒలింపిక్స్ లో 400 మీటర్స్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు గోల్డ్ మోడల్ మెరిట్ సర్టిఫికెట్ జిల్లా అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డిప్యూటీ డీఈవో పి. జిల్లా అప్పారావు జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష? నాయుడు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ వారు చేతుల మీదగా ఇవ్వడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జోగుంపేట ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం దివ్యాంగ విద్యార్థిని అభినందించారు ఈ సందరరేగా హెచ్ఎం నాగభూషణం మాట్లాడుతూ జాతీయస్థాయిలో మరిన్ని బహుమతులు తెచ్చుకోవాలని తెలిపారు అదేవిధంగా ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం కూడా దివ్యంగా విద్యార్థులకు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తోటి సిబ్బంది ఐఈఅర్పపి రమణి విద్యార్థులు దివ్యాంగ విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## కృష? దేవి పేట ఎస్సై రిషికేశ్వరరావు కుశుభాకాంక్షలు తెలిపిన వైసిపిజిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల్ సుజాత



**గొలుగొండ డిసెంబర్ 9 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంమండలం,ఎ.యల్.పురం మేజర్ పంచాయతీ పోలీస్ స్టేషన్ కి నూతనముగా బదిలీపై వచ్చిన రిషికేశ్వర్రావు గారిని మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలియ పరిచిన గ్రామ సర్పంచ్ జిల్లా వై.యస్.ఆర్.సిపి మహిళాధ్యక్షరాలు శ్రీమతి లోచల.సుజాత, గ్రామ పార్టీ అధ్యక్షులు చిటికెల.వివేకానంద నాయుడు, వైస్ సూపర్ సర్పంచ్ కుండల పెదబాబులు.అలాగే ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణలో మంచి సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ వ్యవస్థని ప్రజలకు మరింత చెరువుగా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్నూరు రాజబాబు,తామరపల్లి శివ, కాళ్ల సత్తిబాబు, మజ్జి. సత్యనారాయణ,బంగారు కృష? కోలంకి కొండబాబు తదితరులు పాల్గొన్నారు

## మండల సర్వసభ్య సమావేశం రసాభాస




**గొలుగొండ డిసెంబర్ 9 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు గజ్జలపు మణికుమారి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ చోద్యం కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి వైస్ ఎంపీపీలు సుర్ల బాబ్జి జక్కు నాగమణి అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు మొదట స్థాపిగా జరుగుతున్నప్పటికీ కొత్త పెన్షన్లు విషయం మంజూరు చేయాలని ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది సర్పంచులు రఘురామచంద్రరావు నల్లబెల్లి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నలపై మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరమణ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సాంబమూర్తి వివరణ తెలియజేశారు.

## నూతన రోడ్ల నిర్మాణానికి 9.55 కోట్ల రూపాయలు నిధులు మంజూరు



**క్రిష?గిరి డిసెంబర్ 9 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మరో రెండు కొత్త రోడ్ల నిర్మాణానికి 9.55 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్, టిడిపి సీనియర్ నాయకులు మద్రి శ్రీరాములు తెలిపారు. నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం లో ఉన్న మల్యాల రైల్వే స్టేషన్ నుండి మండలంలోని కటారి కొండ, ఆలం కొండ ,లక్కసాగరం గ్రామాల మీదుగా తెగదొడ్డి క్రాస్ వరకు నూతన తారు రోడ్డు వంతెనల నిర్మాణానికి 8.23 కోట్ల రూపాయలు, బోయ బొంతిరాళ్ళ గ్రామం నుండి తుగ్గలి మండలం లోని బొంది మడుగుల గ్రామం వరకు 1.32 కోట్ల రూపాయలు నిధులను పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ మంజూరు చేయించారని వారు పేర్కొన్నారు. మల్యాల రైల్వే స్టేషన్ నుండి తెగదొడ్డి వరకు ఉన్న రోడ్డు కొన్ని ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోక ఆ దారి ముళ్ళ కంప చెట్లతోపాటు గుంతలమయంగా మారింది. ప్రభుత్వాలు ఎంతోమంది పాలకులు మారిన ఏ రాజకీయ నాయకులు,అధికారులు కాని ఈ రోడ్డు మార్గాన్ని దారి లో ఉన్న వంతెనలను నిర్మాణానికి కృషి చేయలేదు. ఈ రోడ్డు మార్గంలో వాహనదారులు పడుతున్న తీవ్ర ఇబ్బందులను గుర్తించిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ రాష్ట్ర రాజధాని అమరావతి లో ఉన్న సంబంధిత మంత్రివర్యులకు ఈ రోడ్ల పరిస్థితిని వివరించి కొత్త రోడ్లకు నిధులు మంజూరు చేయించారు. ఈ రెండు కొత్త రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్, టిడిపి సీనియర్ నాయకులు మద్రి శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు ఎస్.కె రఫీ సాహెబ్ తోపాటు కటారి కొండ సర్పంచ్ లెనిన్ బాబు, బోయ బంతిరాళ్ల సర్పంచ్ రవి మోహన్ లు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.